## దద్దణాల చెరువుకు సొంత నిధులు ఖర్చు చేసి నీళ్లు తెప్పించిన మంత్రి బీసీ

**- నేడు రైతులకు ప్రజలకు పరిష్కారం చూపిన మంత్రి**

**బనగానపల్లె, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** బనగానపల్లె సమీపంలో 13 కిలోమీటర్ల దూరంలో ఉన్న దద్దణాల చెరువు జుర్రేరు ప్రాజెక్టుకు ఎత్తిపోతల పథకంకు రా ష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సొంత నిధులతో నాలుగు మోటర్లకు రూ.25లక్షలకు పైగా ఖర్చుచేసి నీళ్లు ఇచ్చి రైతుల కన్నీళ్లు తుడవడం హర్షించదగ్గ విషయమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సీపీఎం మండల కార్యదర్శి ఏ.సుబ్బారెడ్డి, సీపీఐ జిల్లా సమితి సభ్యులు సంజీవులు, మండల సహాయ కార్యదర్శులు ఏ.శివయ్య, డి.బాలకృష్ణలు తెలిపారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ దద్దణాల ప్రాజెక్టుకు ఎస్సార్బీసీ కాలువ ద్వారా రూ.20కోట్లకు పైగా ఖర్చుచేసి 17.74కూ ్యసెక్కుల నీరు కేటాయించారు. 2018 సంవత్సరంలో ఎత్తిపోతల పథకం ప్రారంభించారు. అయితే గత ప్రభుత్వం నీళ్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేసి రైతులకు తీవ్రమైన అనా ్యయం చేశారన్నారు. జు ర్రేరు ప్రాజెక్టు కింద మండలంలోని గ్రామాలు యాగంటి పల్లె, మాదాసుపల్లె, మీరాపురం, సాధుకొట్టం, పాతపాడు, జోలాపురం గ్రామాల్లోని 1514 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మొక్కజొన్న, వరి, మిరప, పత్తి, కంది పంటలను రైతులు సాగుచేసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే గ్రామాల్లో వేసవి కాలంలో బోర్లల్లో నీరు తగ్గకుండా ఉంటుందని తద్వారా తాగడానికి మంచి నీరు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఎవరి ప్రభుత్వం చేసినా సీపీఐ పార్టీ అభినందిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, న్యాయశాఖ, ముస్లిం మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్‌లు చొరవ చూపి నందా ్యల పట్టణానికి కేవలం 17కిలోమీటర్ల దూరంలో ఉన్న అలగనూరు రిజర్వాయర్ ఏడు సంవత్సరాల నుండి నిరుపయోగంగా ఉందన్నారు. కేవలం రూ.32కోట్లు నిధులు ఇవ్వలేక గడివేముల, మిడుతూరు మండలాలతోపాటు నందికొట్కూరు పట్టణానికి తాగడానికి మంచినీరులేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ సమస్యకు పరిష్కారం కూడా ఈబడ్జెట్ సమావేశాల్లో నిధులు కేటాయించి పరిష్కారం చూపాలని సీపీఐ పార్టీ తరుపున కోరుతున్నామని ఆయన అన్నారు.

## శ్రీశైల మల్లన్న ప్రసాదం మహబాగ్యం

**: శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహాణాధికారి శ్రీనివాసరావు**





**శ్రీశైలంప్రాజెక్టు,పి బ్రవరి27,ప్రభాతవార్త :** శ్రీశైల మల్లన్న ప్రసాదం మహబాగ్యం అని శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహాణాధికారి ఎం.శ్రీనివాస రావు వ్యాఖ్యనించారు. ఓంనమ: శివయా, ఓంనమ: శివయా.. అంటూ శివ పంచాక్ష రినామం క్షేత్రం నలుదిశల ప్రజ్వరిల్లిందిన్నారు. తరలివచ్చిన అశేష భక్తజనసందోహం అ శ్రీశైల మల్లన్నను దర్శిచుకోని పునితులైయ్యారన్నారు. హరహర మహదేవా శంబోశంఖరా అంటూ అ పరమశివున్ని భక్తాదులు వేడుకోవడం జరిగింద న్నారు. తరలివచ్చిన అశేష భక్తజనసందోహంకు మల్లన్న ఉచిత ప్రసాదం అందించి తృప్తిపరచడం తమకు ఎంతో సంతోషాని ్ప కలిగిసు ్తుందన్నారు. మల్లన్న ప్రసాదం మహాభక్తి బావంతో, నిష్టతో, తయారు చేస్తుంటారు అన్నారు. ప్రసాదం తయారిలో శనగపిండి, చక్కర, నెయ్యి, జీడిపప్పు, ఎండుద్రాక్ష, యాలుకలు, పచ్చకర్పురం, జాజికాయ స్వచ్చమైన పధార్దలతో ఈ ప్రసాదం తయారు చేస్తారన్నారు. ఈ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రమారమి 200 మందితో లడ్డు తయారికి, తరలింపుకు విజయవాడ నుండి వచ్చిన వర్కర్లతో పనిచేయించడం జరిగిందని వ్యాక్యనించారు. ఈ భ్రహ్మోత్సవ వేడుకలకు ముందస్తుగా అనుకున్న ప్రణాళిక ప్రకారం నేటి వరకు 35 లక్షల పై చిలుకు లడ్డు ప్రసాదాలను తయారు చేయించి భక్తులకు అందుబాటులో ఉంచడం జరిగిందని వివరించారు. అదే విధంగా ఈ ఏడాది దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మరియు మంత్రులు అనగాని సత్యప్రసాద్, హోంశాఖ మంత్రి అనిత, శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి, కలేక్టర్ రాజకుమారి గనియా, జేసి, విష్ణుచరణ్‌లు సంయుక్తంగా తీసుకున్న ఉచిత ప్రసాదం పంపిణి విధానంతో సుమారు 4 లక్షల లడ్డులను భక్తులకు అందించడం జరిగిందని పేర్కొన్నారు. మల్లన్న క్షేత్రం ఓ మహిమాన్విత క్షేత్రం అ సా ్వమిఅమ్మవార్ల చెంతన భక్తులకు సేవలు అందించడం పూర్వ జన్మ శుక్రతం అని అన్నారు.

# కన్నుల పండువగా శ్రీశైల మల్లన్న..రథోత్సవం..!

- **భక్త జనసందోహం నడుమ మల్లన్న తెప్పోత్సవం**





**మహాశివరాత్రి పురస్కరించుకోని నవాహ్నికదీక్షతో పందుకొండురోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు తొమ్మిదవ రోజైన గురువారంనాడు శ్రీస్వామి అమ్మ వార్లకు విశేష పూజలు జరిగాయి. తరువాత యాగశాల యందు శ్రీచండీశ్వర స్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు,పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షారి, నిత్యహోమాలు,రుద్రహోమం,చండీహోమం,కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.అదే విధంగా ఈ సాయంకాలం ప్రధోషకాల పూజలు, జపాను ష్టానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడ్డాయి.**

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి27, ప్రభాతవార్త**
కన్నుల పండువగా శ్రీశైల మల్లన్న రథోత్సవం:-ఇలకైలాసం శ్రీశైల మల్లన్న క్షేత్రం నిత్య ద్వేదీపా ్యమానంగా విరాజిల్లుతున్న ఈ క్షేత్రం ముక్కోటి దేవతలకు నెలవు. నిత్యం శివపంచాక్షారి నామ: ప్రజ్వరిల్లూతూ ఓం నమం:శివయా అంటూ భక్తాదులు పటిస్తూ శ్రీభ్రమరాంబా, మల్లికార్జునస్వామివార్ల దర్శన భాగ్యంతో పునితులౌవుతుంటారు. తమను చల్లగా చూడవయ్యా స్వామి నీ వేడుకలకు తరలివచ్చాము అంటూ మనసారా వేడుకుంటుంటారు భక్తాదులు. అ పరమశివుని దర్శన భాగ్యం కోరకు రాష్ట్రాల సరిహద్దులను దాటి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తుంటారు. మహాశివరాత్రి పర్వదినం మరుసటి రోజున సాయంకాలం స్వామిఅమ్మవార్ల రథోత్సవం జరిపించబడింది. రథోత్సవంలో సంప్రదాయాన్ని అనుసరించి ముందుగా రధాంగపూజ, రధాంగహోమం, రధాంగబలి కార్యక్రమాలు నిర్వహించారు. రధాంగబలిలో వసంతంతో నింపిన గుమ్మడి కాయలు, కొబ్బరికాయలు, కుంభం (అన్నంరాశి)సాత్వికబలిగా సమర్పించడం జరిగింది. తరువాత శ్రీస్వామి అమ్మవార్లను రథంపైకి వేంచేబు చెయించి రథోత్సవం జరిపించబడింది. ఈ రథోత్సవ దర్శనం వలన సర్వపాపాలు తొలగిపోతాయని, కోరిన కోరికలు నెరవేరుతాయని చెప్పబడుతోంది. రథోత్సవాన్ని పురస్కరించుకోని బంతి, చామంతి,..





• వివరాలు 2లో

## ఎద్దుల పోటీ.. సై అంటే సై..!



**నంద్యాల, పిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి**
మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని మహానందీశ్వరుడి బ్రహ్మోత్సవాలు గతమూడు రోజుల నుండి కనుల పండుగగాజరుతున్నాయి అందులో బాగంగా గురువారము వృషభరాజులు పోటీలు సై అంటే సై అనేరీతిలో ప్రారంభమైనాయి ఈ పోటీలను రాష్ట్ర న్యాయ , ముస్లీం సంక్షేమా శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ లాంచనపంగా ప్రారంబించారు. శ్రీశైలం నియోజక వర్గంలోని మహానంది పుణ్యక్షేత్రము రెండవది ఇక్కడ బ్రహ్మోత్సవాలో అఖిల బారత ఒంగోలు జాతి ఎద్దుల బలాలబలాలు సై అంటే సై అనే రీతిలో సాగుతాయి. వీటిని మంత్రి ప్రారంబించారు ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ ఈఎద్దుల పోటీలుకేవలము సంప్రదాయ క్రీడ మాత్రమే కాకుండా రైతులకు మరియు పశుసంవర్ధక రంగానికి మద్దత్తునందించే గొప్ప కార్యక్రమని గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడముతో పాటు ఈ పోటీలు వ్యవసాయాన్ని అరోగ్యవంతమైన పశుపోషణను రైతుల అసక్తిని పెంపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు. గ్రామీణ సంప్రదాయాలను రైతుల అబివృద్ధిని పశుసంవర్ధకాన్ని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలరను మంత్రి వివరించారు. ఈకార్యక్రమంలో కొట్టాల శివనాగిరెడ్డి, యంపిపిబుడ్డారెడ్డి యశ్వనీ,కెసి కెనాల్ ప్రాజెక్టు కమిటి అద్యక్షులు బన్నూరురామలింగారెడ్డి అడ్వికెట మిట్నాలరాజేశ్వరరెడ్డి కొట్టా రాజేష్ మరియు స్థానిక ప్రజా ప్రతినిదులు అదికారులుఈఓ శ్రీనివాసరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## 1న యాగంటి శివదీక్ష విరమణ

**- దీక్ష విరమణలో పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి**

**బనగానపల్లె, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానంలో మార్చి 1వ తేదిన శివదీక్ష మాల విసర్జన కార్యక్రమం ఉంటుందని శివదీక్ష గురుస్వామి, నందా ్యల జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెలే ్య కాటసాని రాంభూపాల్‌రెడ్డి తెలిపారు. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆయన సతీ సమేతంగా యాగంటి క్షేత్రానికి విచ్చేసి దేవస్థానంలో స్వామివారికి ప్రతే ్యక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆయన సతీమణి కాటసాని ఉమామహేశ్వరమ్మ, కుమారుడు శివ నరసింహారెడ్డిలు బుధవారం రాత్రి స్వామిఅమ్మవార్లకు బంగారుధార పాత్ర, వెండి హారతులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కఠోర నియమాలతో గత నలభై రోజులుగా పాటిస్తున్న యాగంటి శివదీక్ష విసర్జన మార్చి 1వ తేది దీక్ష విరమిస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం పాతపాడు గ్రామ ముఖ ద్వారం నుంచి పాదయాత్రగా బయలుదేరి యాగంటి దేవస్థానానికి చేరుకుని దేవస్థానంలో మాల విసర్జన చేపడతామని ఆయన తెలిపారు. గత మండల కాలంగా దీక్ష పాటించి మాల విసర్జన చేసే శివస్వాములకు శ్రీ ఉమామహేశ్వర నిత్యాన్నద సంస్థ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేస్తున్నట్లు తెలిపారు.



# అక్షర లక్ష్యం.. నెరవేరేనా..!

- స్థానిక సెలవులంటూ బడులకు సెలవులు..
- ముందుకు సాగని విద్యాబోధన..
- స్థానికంగా ఎలాంటి ఉత్సవం లేకున్నా..
- స్థానిక సెలవు ప్రకటించిన 29 బడులు..
- ఇద్దరు ఎంఈవోలు ఉన్నా.. పర్యవేక్షణ సున్నా..



**కోసిగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**
అక్షరాస్యతలో జిల్లాలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన కోసిగి మండలంలో అక్షర లక్ష్యం నెరవేరేనా అంటూ నిలదీస్తున్నారు.. విద్యావేత్తలు.. అసలే వెనుకబడిన ప్రాంతం ఇందులో బడులకు స్థానిక సెలవులంటూ బడులను బంద్ చేస్తున్నారు.. దీంతో విద్యాబోధన ముందుకు సాగడం లేదు..ప్రభుత్వం సెలవు ఉన్నప్పటికి మరొక సెలవు కోసం స్థానిక సెలవును ప్రకటించుకుని ఉపాధ్యాయులు బడులకు డుమ్మ కొడుతున్నారు..ఇందులో భాగంగా కోసిగిమండలంలో సుమారు 29 బడులకు ఏక కాలంలో స్థానిక సెలవు అంటూ గురువారం బడులకు సెలవును ప్రకటించుకునా ్నరు..26వ తేదిన మహా శివరాత్రిసందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించింది.. అయితే మరుసటి రోజు బడులకు రావాల్సిన ఉపాధ్యాయులు స్థానిక సెలవు అంటూ ఎంఈవోకుఅర్జీ పెట్టి కోసిగిలోని ఎంఆర్‌సీలో పెట్టి వెళ్లారు.. దీంతో శుక్రవారం మండలంలోని 29 పాఠశాలలు తెరుచు కోలేదు.. అంటే వరసగా రెండు రోజుల పాటు సెలవులు వస్తాయని ఉపాధ్యాయులు భావించి ఇలా చేసినట్లు తెలుస్తోంది..అంకితభావంతో చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులు ఇలా సెలవులంటూ బడులను బంద్ చేస్తే అక్షర లక్ష్యం నెరవేరుతుందా అంటూ మండలంలోని విద్యావేత్తలు అంటునా ్నరు.. ఇక స్థానిక సెలవు విషయానికి వస్తే.. సంవత్సరంలో వచ్చే ప్రభుత్వ సెలవులతో పాటు స్థానికంగా ఏదైన ఉత్సవం కానీ గ్రామానికి సంబందించిన కార్యంగానీ ఉంటే ఆ సమయంలో స్థానిక సెలవును ప్రకటించి బడికి సెలవు ఇవ్వాల్సి ఉంటుంది..అలాగే గ్రామానికి సమీపంలో కూడా ఏదైన ఉత్సవం జరిగితే కూడా స్థానిక సెలవును ప్రకటించుకోవచ్చునని విద్యారంగ అధికారులు తెలుపుతున్నారు..కానీ ఇక్కడ సమయం లేదు,సందర్భం లేదు కానీ...

• వివరాలు 2లో

# ఆదోని మైనారిటీ కేజీబీవీల..అరాచకాలు..!

- ఒక కోడిగుడ్డు నలుగురికి పంచుతున్న వైనం
- వారానికి ఒకసారి అరటిపండు
- చివరకు కిషోర్ బాలికల కనీస అవసరాలు తీర్చని దుర్మార్గం
- సమగ్ర శిక్ష ఏపీసికి ఫిర్యాదు చేసిన విద్యార్థినిలు
- షోకాజ్ నోటీసులు ఇచ్చిన అధికారులు




**విద్యార్థినిల చదువు కుటుంబాలను సమాజాన్ని దేశాన్ని బలపరుస్తుంది. అయితే కొందరు మహిళలు విద్యార్థినులను చదువుకు దూరం చేసే దుర్మార్గం పనులు చేస్తున్నారు. అలాంటి కోవలో ఆదోని మైనారిటీ కేజీబీవీ పాఠశాల చేరింది. అక్కడి మహిళా ప్రిన్సిపల్ విద్యార్థినిల కనీస అవసరాలు కూడా తీర్చకుండా... దుర్మార్గంగా ప్రవర్తిస్తూ... ఈ చదువు మాకొద్దు బాబు... అనేలా విద్యార్థినులను వేధిస్తోంది. ఈ విషయంపై సమగ్ర శిక్ష అధికారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ... చర్యలకు ఉపక్రమించారు. ఈ పరిస్థితి, ఒక్క ఆదోని మైనారిటీ కేజీబీవీ లోనే ఉందా.. అన్ని కేజీబీవీ లలో ఇదే పరిస్థితి ఉందా? తేలాల్సి ఉంది**

**కర్నూలు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**
కర్నూలు జిల్లాలోని ఆదోని మైనార్టీ కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాంటి విద్యాలయంలో నేడు విద్యా ప్రమాణాలు అడుగంటి పోయాయి. అక్కడ చదువుతున్న విద్యార్థినిలు ఈ చదువు మాకొద్దు అని పారిపోయేలా నిర్వాహకులు ప్రవర్తిసు ్తన్నారు. ప్రభుత్వం ఇచ్చే సదుపాయాలు విద్యార్థులకు అందకుండా సొంతానికి వాడేసుకుంటూ నీచంగా ప్రవర్తిస్తున్నారు. కిషోర్ బాలికల కనీస వసరాలు కూడా పట్టించుకోని సదరు మహిళా నిర్వాహకు రాలిపై సమగ్ర శిక్ష అధికారులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. ఆమెపై కఠిన చర్యలకు సిఫార్సు చేస్తామంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదోని మైనార్టీ కేజీబీవీ లో విద్యార్థులకు ఒక విద్యాలయం లాగా కాకుండా, ఒక జైలు లాగా పరిస్థితి ఉంది. ఒకటి రెండు అని కాకుండా అక్కడి అక్రమాలు చెప్పాలంటే చాలానే ఉన్నాయి. అందులో కొన్ని అక్రమాలకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి విద్యార్థులకు కోడిగుడ్లను అందిస్తున్నారు. ఒక కోడిగుడ్డును నాలుగు భాగాలు చేసి నలుగురు విద్యార్థులకు పెడుతున్నారు. మిగిలించుకున్న గుడ్లను మాయం చేస్తున్నారు. హవ్వా... అని ముక్కున వేలేసుకునే విషయం ఇది .అంతే కాదు ప్రతిరోజు ఇవ్వవలసిన అరటిపండు ఒక్కరోజు మాత్రమే ఇస్తున్నారు. మిగిలిన రోజుల అరటి పండ్లు మళ్ళీ మాయమవుతున్నాయి. ఇక చికెన్ వండితే అదో దుర్మార్గం. సరిగా ఉడికించిన కూర పెడితే విద్యార్థినిలు ఎక్కువగా తింటారనే ఉద్దేశంతో సగం ఉడికిన కూర మాత్రమే పెడుతున్నారు. దీంతో సగం చికెన్ మాత్రమే ఉపయోగిస్తూ.. సగం చికెన్ మళ్లీ మాయం చేస్తున్నారు. చివరకు బాలికలకు అందించే శానిటరీ నాప్కిన్స్ కూడా మాయం చేస్తున్నారు. ఈ దుర్మార్గానికి అక్కడి విద్యార్థులు అల్లాడి పోతున్నారు. ఇక పనుల విషయానికొస్తే అక్కడ ఉన్న స్వీపర్ ఓన్లీ కారిడార్ మాత్రమే చీపురుతో క్లీన్ చేస్తుంది. డార్మెట్రీ.. తరగతి గదులు విద్యార్థులు క్లీన్ చేయాలి. ఇక ఇంకో స్పెషల్ విచిత్రం ఏంటంటే అక్కడి ప్రిన్సిపల్ కు చికెన్ వండే రోజు స్కూల్ నుంచే క్యారియర్ వెళ్తుంది. అందుకు సంబంధించిన చపాతీలు తదితర పనులు విద్యార్థులు చేసి పెట్టాలి. సదరు మేడంకు మాత్రం చికెన్ బిర్యానిలు ఇంటికి మాత్రమే కాక, బంధువుల ఇళ్లకు కూడా వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఇలా విద్యార్థుల కడుపు కొట్టి.. వారిని మానసిక వేదనకు గురి చేస్తూ... ఈ చదువు వద్దు అనిపించేలా ప్రవర్తిస్తున్న సదరు ప్రిన్సిపాల్ పై విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు. ఆ విషయంపై సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు తన బృందంతో వెళ్లి విచారించారు. విద్యార్థినిలతో ప్రత్యేకంగా మాట్లాడారు. విద్యార్థులు చెప్పిన విషయాలకు ఆయన తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఆ మేరకు సదరు కేజీబీవీలో పూర్తిస్థాయి విచారణ చేసి ప్రిన్సిపల్ కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. అంతేగాక విద్యార్థుల పట్ల ఆ విధంగా ప్రవర్తించిన ఆమెను టెర్మినేట్ చేసేందుకు సిఫార్సు చేస్తామని సమగ్ర శిక్ష ఏపీసి శ్రీనివాసులు వివరణ ఇచ్చారు.

## లోకేష్ పర్యటన ఏర్పాట్లపై రాఘవేంద్రరెడ్డి పరిశీలన..



**మంత్రాలయం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:**
మార్చి 1వ తారీఖున అనగా రేపు శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం విచ్చేస్తున్న రాష్ట్ర విద్యా,ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి గురువారం పరిశీలించారు. హెలిప్యాడ్ మైదానం, గెస్ట్‌హౌస్, ఆలయ ప్రాంగణాన్ని సబ్‌కలెక్టర్ మౌర్యభరద్వాజ్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం అధికారులతో వివరాలు తెలుసుకున్నారు. లోకేష్ పర్యటనకు ఎటువంటి ఏర్పాట్లు చేయాలో అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. శ్రీమఠం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, రాకేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వరదరాజు, అశోక్‌రెడ్డి తహశిల్దార్ రవి, సిఐ రామాంజులు తదితరులు ఉన్నారు.

## ఐస్ ముద్దపై శివలింగం అద్భుతం అమార్చిన చిన్నారి



**ఆదోని ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** ఆదోని పట్టణానికి చెందిన విద్యార్థి ఉజ్వలా ప్రముఖ కిడ్నీస్ పాఠశాలలో 3వ తరగతి చదువుతున్న ఉజ్వల మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకొని ఐస్ ముద్దపై శివలింగాన్ని తయారు చేసి అందరిని ఆశ్చర్యపరిచింది. ఎలాంటి శిక్షణ లేకుండా, స్వయంగా తన సృజనాత్మకతతో శివలింగాన్ని తీర్చిదిద్దడం విశేషం. ఈ సూక్ష్మ శిల్పకళను తయారు చేయడానికి ఉజ్వలకు ఒక గంట సమయం పట్టింది అన్నారు. ఐస్ ముద్దను తన చేతుల్లో పట్టుకొని సుతిమెత్తగా శిల్పాన్ని రూపొందించిన విధానం అక్కడున్నవారిని ఆశ్చర్యానికి గురిచేసింది. కేవలం ఐస్ గడ్డతో శివలింగాన్ని సునాయాసంగా తయారు చేయగలగడం ద్వారా తన ప్రతిభను చాటుకుంది. విద్యార్థి యొక్క సృజనాత్మకతను పాఠశాల టీచర్లు, ఉపాధ్యాయులు, యాజమాన్యం అభినందిస్తూ ఉజ్వాలపై ప్రశంసలు కురిపించారు. చిన్నా వయసులోనే పునీతమైన శివలింగాన్ని రూపొందించిన ఉజ్వల, భవిష్యత్తులో గొప్ప శిల్పి అవుతుందని ఆశాభావం వ్యక్తమైంది. ఆమెకు మహాశివరాత్రి పట్ల ఉన్న భక్తి, కళాప్రతిభ ఈ చిన్న వయసులోనే అందరినీ ఆకట్టుకుంది. పలువురు ప్రశంశించారు

# సబ్ రిజిష్టర్ కార్యాలయంకు వెళ్లితే దేవుడికే దిమ్మ తిరుగుతోంది..?

**: మ్యారేజి సర్టిఫికెట్‌కు వెళ్లితే కట్నం కంటే అదిక రేటు..!?**
**: అయిన వారికైతే రూ 3వేలు.. కాని వారికి అయితే రూ 5వేలటా..!?**
**: మన ఫైలు కదలాలంటే ఆ రైటర్సు చెప్పితే.. ముందుకు?**




**నంద్యాల, ఫిబ్రవరి 27,ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల జిల్లా కేంద్రము అయినప్పటి నుండి సంచనాలకు పెట్టింది పేరుగా నిలుస్తోంది. ఇక్కడ నకిలీలకు, డూప్లికెట్‌లకు కేరఫ్ అడ్రసుగా మారుతోంది.ఇక్కడ అన్ని శాఖలో ప్రతి పనికి ఒక రేటుగా నిర్ణియించారు. ఏ శాఖలో చూసిన ఏముంది అంతా దోపిడినే లంచము లేనిదే ఏ ఒక్క ఫైలు కదులదటా? పెద్ద సారులది ఏమి చెల్లదు ఉన్నదంతా కింది స్థాయి సిబ్బంది ద్వారానే ప్రజలను దోపిడీ చేస్తున్నారని అరోపనలు బలంగా ఉన్నాయి అన్నింటికంటే సబ్ రిజిష్టరు కార్యాలయంలో దోపిడి చూస్తే పుట్టించిన దేవుడికి కూడా దిమ్మ తిరుగుతుందనే వాదనలు ఉన్నాయి.నంద్యాల సబ్ రిజిష్టరు కార్యాలయంనకు ఏ పనిమీద వెళ్లిన మన జేబులు ఖాళీ కావల్సిందే ముఖ్యంగా ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విదానము సబ్ రిజిష్టకార్యాలయాలకు వరముగా మారాయి. గతంలో అయితే ఏ వర్గానికి చెందిన వారికి అ వర్గం పెద్దలు, గురువులు, హిందువులకు అక్కడే కళ్యాణ మండపములోనే సర్టిపికెట ఇస్తే సరి పోయేది కాని ఇప్పుడు ప్రభుత్వం ఏ మతానికి చెందిన వారైన సరే రిజిష్ట కార్యాలయం నుండి మ్యారేజ్ సర్టిపికెట్ పొందాలని నిబందన పెట్టారు. దీనితో పెళ్లి చేసుకున్న ప్రతి ఒక్కరు నేడు రిజిష్టరు కార్యాలయం గడప తొక్కాల్సిందే ఇదే వారికి కాసుల వర్షము కురిపిస్తోంది. హిందువు పెళ్లి అయితే కొద్దిగా అంటే గుడ్డిలో మెల్ల మిన్న అనే సామెతగా కాస్త ముందుకు వస్తుందేమో కాని ఇతరుల మ్యారేజ్ సర్టిపికెట్ అంటే పెళ్లితో పడ్డ కష్టం కంటే ఇక్కడే అదికముగా శ్రమించాలి దీనికితోడు ఇక్కడ దోపిడి కట్నము కంటే అదికముగా ఉందని అరోపనలు ఉన్నాయి.పెళ్లి తర్వాత నెల రోజులలోపు అయితే సచివాయలం, లేక మున్సపల్ కార్యాలయాలో సర్టిపికెట్ పొందాలి. అయితే నెల అంటే నవదంపతులకు కుదరదు. దీనితో వారు సబ్ రిజిష్ట కార్యాయంకు వెళ్లిక తప్పడము లేదు. అయితే ఇక్కడ నిబందన పేరుతో ముక్కుపిండి రూ 3వేలనుండి రూ 5000వరకు వసూలు చేస్తున్నారని అరోపనులు వినిస్తున్నాయి. దీనికి తోడు ఇక్కడ డాక్యుమెంటు రైటర్స్ చెప్పిందే వేదము వారు చెప్పంది ఒక్క ఫైలు కూడా ముందుకు సాగదనే విమర్శులున్నాయి. అందుకే ఇక్కడ పని చేస్తున్న అదికారికి ఏమి ఉండదు పెత్తనము అంతా అ ఇద్దరు డాక్యుమెంటు రైటర్సుదే అనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. నిబందన ప్రకారము మ్యారేజ్ సట్టిపికెట్‌కు రూ 180 రూపాయలు చలానా కట్టాలి, అయితే ఇక్కడ అదికాక రూ 3000లనుండి రూ 5000వరకు వసూలు చేస్తున్నారని విశ్వసీయం సమాచారము.ఇక్కడున్న ఇద్దరు డాక్యుమెంటు రైటరు్స కీలకముగా మారారు. ప్రభుత్వం నిబందన ప్రకారము డాక్యుమెంటు రైటర్సు కార్యాలయంలోకి వెళ్లరాదు కాని ఇక్కడ వారు అక్కడే తిష్ట వేసుకుని పెత్తనమె చెల్లియిస్తున్నా అదికారులుచూస్తున్నారే తప్ప ఏనాడు మదలించలేదు ఒక వేళ అపని వారు చేస్తే వారి జేబులు నిండవనే అరోపనలు ఉన్నాయి.ఈ ఒక్క మ్యారేజ్ సట్టిపికెటే కాదు ఇక్కడికి పనుల కోసం వెళ్లి జేబులు ఖాళీకాక తప్పదదనే వాదనులు ఉన్నాయి. ఇప్పటికైనా ఉన్నతాదికారులు నంద్యాల సబ్ రిజిష్టరు కార్యాలయంలో జరుగుతున్న దోపిడీ అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## సారా నిర్మూలనకు అందరు కృషి చేయాలి



**నందికొట్కూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిషాత్మకంగా నాటు సారా నిర్మూలనకు కోసం గొప్ప కార్యక్రమం చేపట్టిందని అందరు కృషి చేయాలని ఎక్సైజ్‌శాఖ ఎస్సై జఫరుల్లా తెలిపారు. గురువారం నవోదయం 2.0 లో భాగంగా స్తానిక శిశు సంక్షేమ శాఖ కార్యాలయం నందు సారా నిర్మూలన గురించి అవగాహాన సదస్సు నిర్వహించారు. సిడిపివో కోటేశ్వరి మాట్లాడుతు సారా వల్ల సామాన్య కుటంబాల జీవనం తీవ్ర ఇబ్బందులో పడిపోతుందని కావున మన వంత మనం సారా నిర్మూలనకు కృషిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపివో మంగవల్లి,సూపర్‌వైజర్లు వరలక్ష్మి, జి.వెంకటేశ్వరి, రమణమ్మ, ఎక్సైజ్‌శాఖ సిబ్బంది కుమారి, పద్మనాభం,శ్వేతారాని తదితరులు పాల్గొన్నారు.

## వైబోవంగా శ్రీశివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**నందికొట్కూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** మహాశివరాత్రి మహోత్సవాలలో భాగంగా సాయిబాబ పేట శివాలయంలో, పురాతన ఆలయమైన శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయాలలో శ్రీశివపార్వతుల కళ్యాణం వేదపండితులు నరసింహ్మాస్వామి, శేషుస్వామి మంత్రోక్షరణలతో భాజా భజంత్రీ మధ్య అత్యంత వైబోవంగా జరిగింది. మహాశివరాత్రి 12.30 గంటలకు లింగోద్భవం సంధర్భంగా స్వామి వారి అభిషేకాలు ప్రత్యేక పూజలు చేశారు. ఓం నమశ్శివాయ పంచాక్షరీ నామంతో ఆలయాలు మారుమ్రోగాయి. స్వామి అమ్మవార్ల కళ్యాణం తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహాకులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి27,ప్రభాతవార్త**

శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్యర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు గురువారంనాడు చీరాల వాస్తవ్యులు కె.మోహన్ మురళీ అనుదాత రూ.1,11,119/-ల విరాళమును పర్యవేక్షకురాలు హిమబిందుకు అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు,శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని శేషగిరికి ఇవ్వాలి

**– ఎమ్మార్పీఎస్ నాయకుడు యల్లప్ప విజ్ఞప్తి**

**హాలహర్వి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త;** ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని చిన్నహ్యాట శేషగిరికి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు గూళ్యం యల్లప్ప ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఎస్సీ రిజర్వేషన్ కావడం హర్షించదగ్గ విషయమన్నారు. చిన్నహ్యాట శేషగిరి గత 25 సంవత్సరాలుగా టీడీపీ పార్టీ కోసం క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. అలాగే బడుగు, బలహీనవర్గాల ప్రజల కోసం, వారి అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. కావునా ప్రభుత్వం స్పందించి ఆలూరు మార్కెట్ యార్డు చైర్మన్ పదవిని చిన్నహ్యాట శేషగిరికి ఇవ్వాలని కోరారు.

## సీపీడబ్ల్యూ స్కీమ్‌లను తనిఖీ చేసిన జిల్లా అధికారి



**బనగానపల్లె, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మండల పరిషత్ అభివృద్ధి కారా ్యలయంలో జిల్లా బడ్జెట్ ముఖ ్య కార్యనిర్వహణాధికారి జి.వాసరరెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని యాగంటిపల్లె, టంగుటూరు గ్రామాలకు అలాగే అవుకు మండలం నందు సీపీడబ్ల్యూ స్కీమ్‌లను గురువారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి బి.వి.రమణ, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్, ఏఈ సాయి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి విస్తరణ అధికారి డి.సతీష్ కుమార్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపకారవేతనాలకు విద్యార్థుల ఎంపిక

**చాగలమర్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన చాగలమర్రిలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో 8వరతగతి చదువుతున్న ఇర్ఫాన్, మున్వర్‌బాషలు జాతీయ ఉపకార వేతనానికి(ఎన్ఎంఎంఎస్) ఎంపికైనట్లు పాఠశాల ప్రదానో పాధ్యాయులు ఐడికె.శాస్త్రి గురువారం తెలిపారు. 2024లో ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు హాజరై ప్రతిభ కనబరిచి జాతీయ ఉపకారవేతనాలకు విద్యార్థులు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు శ్రీనివాసులు, మహబుబ్‌బాష,శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ దాదాపీర్,పాఠశాల సిబ్బంది బసవరాజు,మల్లికార్జున, మహేంద్ర, తదితరులు అభినందించారు.

## ఉష్ణోగ్రతల నుంచి పంటలను కాపాడుకునేందుకు రైతులకు అవగాహనసదస్సులు

**చాగలమర్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



అధిక ఉష్ణోగ్రతలనుంచి పంటలను కాపాడుకునేందుకు మండల వ్యవసాయదికారి రంగనేతాజీ రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. గురువారం మండలంలోని ముత్యాలపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఆయన మాటా ్లడుతూ రాబోవు ఎండాకాలంలో ఉష్ణోగ్రతల నుంచి పంటలను కాపాడుకునేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. పూతదశలో ఉన్న పంటల్లో ఫలదీకరణ జరిగి పిందెలు అధికంగా రావడానికి ఐదుశాతం బోరాన్ పిచికారి చేయాలని సూచించారు. రైతు విశిష్టసంఖ్య నమోదు ఆవశ్యకత, ఈపంట నమోదు, ఈకెవైసి కొరకు మార్చి 3 చివరితేదీ కనుక పంటనమోదు చేసుకోని రైతులు నమోదు చేసుకోవాలన్నారు.నమోదు చేసుకోనట్లయితే పంటలబీమా వంటివి కోల్పోతారన్నారు. కొనుగోలు కేంద్రాలో ్లపంటలు అమ్ముకోవడానికి అవకాశముంటుందని రైతులకు సూచించారు.ఈ కా్యక్రమంలో రైతుసేవాకేంద్రం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భోగేశ్వరంలో ఉచిత వైద్యశిబిరం



**గడివేముల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త;** గడివేముల మండలంలోని దుర్గా భోగేశ్వరంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 26వ తేదీ నుంచి 28వ తేదీ వరకు గడివేముల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మద్దిలేటి, పీహెచ్ఎన్ సర్వేశ్వరమ్మ, ఎంపీహెచ్ఈఓ మహేశ్వర్‌రెడ్డి, సూపర్‌వైజర్ మనోహర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండువగా శ్రీశైల మల్లన్న.. రధోత్సవం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** గులాబీలు, కాగడాలు,కనకాంబరాలు,చాందిని,తదితర 11 రకాల పుష్పాలతో రధాన్ని అలంకరించడం జరిగింది.ఈ రధోత్సవ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం కార్య నిర్వహణాదికారి ఎం,శ్రీనివాసరావు దంపతులు, బ్రహ్మోత్సవాల ప్రత్యేక అధికారి ఎస్.ఎస్.చంద్రశేఖర్ అజాద్,కలేక్టర్ రాజకుమారి గనియా,జేసి విష్ణుచరణ్,శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్యే బుడ్డారాజశేఖర్ రెడ్డి, అధికారులు, అర్చకస్వాములు,వేదపండింతులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**భక్త జనసందోహం నడుమ మల్లన్న తెప్పోత్సవం:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించు కొని రాత్రి 8.00గం.లకు శ్రీస్వామిఅమ్మవార్లకు తెప్పోత్సవం నిర్వహించడం జరిగింది.ఆలయ పుష్కరిణీ వద్ద ఈతెప్పోత్సవ కార్యక్రమం జరిపించబడింది.ఈ తెప్పోత్సవ కార్యక్రమంలో ముందుగా ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు షోడశోపచారపజులు నిర్వహించ బడ్డాయి. తరువాత ఉత్సవమూర్తులను ఆలయరాజగోపురం నుండి పుష్పాలంకృత పల్లకీలో ఊరేగింపుగా తోడ్కొని వచ్చి పుష్కరిణిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెప్పపై వేంచేబు చేయించి విశేష పూజాదికాలు నిర్వహించబడ్డాయి.తరువాత మంగళవాయిద్యాల నడుమ వేదమంత్రాలతో ఎంతోశాస్త్రోక్తంగా ఈ తెప్పోత్సవం నిర్వహించడం జరిగింది.కాగా వివిద రకాల పుష్పాలతో చేసిన ప్రత్యేక అలంకరణతో,విధ్యుత్‌దీపాలంకరణతో ఈ తెప్ప ఎంతో కళాత్మకంగా రూపొందించబడింది. తెప్పోత్సవాన్ని దర్శించుకొవడం వలన శ్రేయస్సు కలుగుతుంది.శ త్రుబాధలు తొలగిపోతాయి. కోర్కెలు నేరవేరుతాయి. సకాలంలొ తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయి.

## అక్షర లక్ష్యం నెరవేరేనా..

మహాశివరాత్రి మరుసటి రోజు కూడా సెలవును ప్రకటించుకోవడం చూస్తే విద్య పట్ల వారికి ఉన్న అంకితభావం స్పష్టమవుతుంది..ఇలాగే గత వారం రోజుల క్రితం మండల కేంద్రమైన కోసిగిలో శ్రీరేణుకా ఎల్లమ్మరథోత్సవం జరిగితే ఎక్కడో సుదూరంగా ఉంటున్న పాఠశాలలు కూడా స్థానిక సెలవు అంటూ ప్రకటించుకుని మూడు రోజులు వరుసగా సెలవులనుతీసుకున్నాయి.. ఈ మండలానికి ఇద్దరు ఎంఈవో ఉన్నప్పటికి పాఠశాలలపై అజమాయిషీ కొరవడిందనే చెప్పవచ్చు. ఎంఈవో ఇద్దరు కూడా పర్యవేక్షణలోశూన్యమని తెలుస్తోంది..స్థానిక సెలవుఅంటూ ఇచ్చిన అర్జిపై ఎందుకు అంటూ ప్రశ్నించాల్సిన ఎంఈవోలు నోరుమెదపక పోవడం విచారకరం..కనీసంవారు ఇచ్చిన అర్జీలపై సంతకం కూడా చేయకుండానే సెలవును మంజూరు చేయడం మరీ విడ్డూరం..కోసిగి మండలంలో 48 పాఠశాలలు ఉంటే ఒకేసారి29 పాఠశాలలకు స్థానిక సెలవు ప్రకటించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి..ఈప్రాంతంలో ఇంత జరుగుతున్నా జిల్లా విద్యాధికారులు మాత్రం నిమ్మకుండి పోతునా ్నరు.. ముఖ్యంగా సాక్షాత్త జిల్లా విద్యాధికారి ఈ కోసిగి మండలానికి ప్రత్యేక అధికారి అయినప్పటికి ఈ ప్రాంతంలో విద్యా వ్యవస్థఅస్తవ్యస్థంగా మారుతున్నప్పటికి పట్టించుకోక పోవడం విచారకరమని కోసిగి విద్యావేత్తలు వాపోతున్నారు.. ఇప్పటికైనా మండల విద్యావ్యవస్థ పైజిల్లా అధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉంది..

**ఎంఈవో-1 వివరణ:**

మండలంలోని 29 పాఠశాలలు ఒకేసారి స్థానిక సెలవును ప్రకటించుకున్న విషయాన్ని కోసిగి మండల విద్యాధికారి మొయినుద్దిన్‌ను దృష్టికి తీసుకెళ్లగా..ప్రతి పాఠశాలకు ఏడాదికి మూడు స్థానిక సెలవులు ఉంటాయన్నారు.. ఇవి స్థానికంగా జరిగే ఉత్సవాలు, సందర్భాలను బట్టి వాడుకోవాల్సి ఉంటాయి..అయితే ఈ మూడు సెలవులను అవసరం ఉన్నప్పుడు మాత్రమే ఉపయోగించుకోవాల్సి ఉంటుంది.. అంతేకాని ఎప్పుడు పడితే అప్పుడు స్థానిక సెలవునుప్రకటించుకోరాదు.. అయినా స్థానిక సెలవులను ప్రకటించుకున్న పాఠశాలలపై విచారణ చేస్తామని దాటువేసారు..గతంలో కూడా ఇలా స్థానిక సెలవును గురించి చెప్పినా ఏమి పట్టించుకోలేక పోవడంతో మండలంలో ఉపాధ్యాయులు ఇలా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది..

## దుఖాణాలకు అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన ఫాస్టు ఫుడ్ సెంటర్‌ను తొలగించండి



**కోడుమూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ః** స్థానిక పాత బస్టాండు దగ్గర ఉన్న షాపింగ్ కాంప్లెక్సుకు ఎదురుగా అడ్డదిడ్డంగా వేసుకున్న ఫాస్టు ఫుడ్ సెంటర్‌ను తొలగించాలని స్థానిక పోలీస్ స్టేషన్‌లో జంగాల దూపం తిమ్మప్ప ఫిర్యాదు చేశారు. తాను లక్షలాధి రూపాయలతో నిర్మించుకున్న షాపింగ్ కాంప్లెక్సుకు అడ్డదిడ్డంగా ఏర్పాటు చేసిన ఫాస్టుఫుడ్ సెంటర్ వల్ల తనకు అద్దెలు రాక నష్ట పోతున్నానని ఆవేదనకు లోనవ్వడం గమనార్హం. ఈ విషయంపై తాను ఇది వరకే స్థానిక గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేదన్నారు. తన కాంప్లెక్సు ఎదుట అడ్డదిడ్డంగా ఫాస్టు ఫుడ్ సెంటర్స్ ఏర్పాటు చేయడం ద్వారా తనకు తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నాయని, వీటిపై వెంటనే చర్యలు తీసుకొని న్యాయం చేయాలని స్థానిక పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా స్థానిక పోలీసులకు తానిచ్చిన ఫిర్యాదు సమయ ం వారం రోజులు దాటినా ఇంత వరకు ఎలాంటి స్పందన లేదని వాపోవ్వడం విచారకరం. తన ఇబ్బందులపై స్పందించాల్సిన అధికారులే మొఖం చాటేస్తే ఇక నాకు దిక్కేవ్వరని ఫిర్యాదు దారుడు తిప్పన గోడుని విలపించడం శోచనీయం.

## రైతులు పార్మర్స్ ఐడి నెంబరు పొందండి



**కోవెలకుంట్ల, పిబ్రవరి 27,ప్రభాతవార్త :** భూమి కలిగిన ప్రతి రైతు కేంద్రము ప్రవేశపెట్టిన పార్మర్స్ ఐడి నెంబరు కలిగి ఉండాలని ఎఓ నిరంజన్ చెప్పారు. గురువారము కోవెలకుంట్ల పట్టణంలో పొలం పిలుస్తు కార్యక్రమం నిర్వహించారు ఇందులో అయన మాట్లాడుతూ కోవెలకుంట్ల మండలంలోని 13వేల పట్టాదారు పాస్ బుక్కులు ఉండగా ఇప్పటివరకు ఐదువేల మంది రైతులు మాత్రమే పార్మర్స్ ఐడి నెంబరు పొందారని మిగతావారు కూడా తప్పసని సరిగా పొందాలని చెప్పారు.

## నాటుసారా నిర్మూలనే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**– నిబంధనలు అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త;** నాటుసారా నిర్మూలనే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం నవోదయం 2.0లో భాగంగా ఆదోని పట్టణంలోని రణమండల కొండల్లో నాటుసారా స్థావరంపై దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ తెలిపారు. 345 లీటర్ల ఘాటైన బెల్లం ఊటను ధ్వంసం చేసి 15 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కేసులో 250 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, 10 లీటర్ల నాటుసారాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆదోనిలో వాల్మీకినగర్‌కు చెందిన బోయ లాలుస్వామి, బోయ రవిలపై కేసులు నమోదు చేసి జైలుకు తరలించినట్లు చెప్పారు. నాటుసారా, అక్రమ మద్యం సరఫరాపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

## భూమి కలిగిన ప్రతిరైతు రైతు విశిష్ట గుర్తింపు నమోదు చేసుకోవాలి

**– ఏఓ హేమసుందర్‌రెడ్డి**
**– గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం**

**గడివేముల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త;** భూమి కలిగిన ప్రతిరైతు రైతు విశిష్ట గుర్తింపు నమోదు చేసుకోవాలనిఏఓ హేమసుందర్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం మండలంలోని ఎల్.కె.తండా, గని గ్రామాల్లో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏఓ హేమసుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం, విధి విధానాలు, ఉపయోగాల గురించి తెలియజేశారు. పొలం కలిగిన ప్రతిరైతు 11 అంకెల గల విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందడం అత్యవసరమన్నారు. రైతులు ఆధార్ కార్డు, పాసు పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డుకు అనుసంధానమైన ఫోన్ నంబర్‌ను తీసుకొని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలన్నారు. మూడు ఓటీపీలను తెలియజేసి రైతు విశిష్టత గుర్తింపు సంఖ్యను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

**చాగలమర్రి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు రక్తాన్ని దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు ఎం.ఎస్.అన్సర్‌బాష పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రమైన చాగలమర్రిలోని పెద్దమకానం జనతా మెడికల్ ఎదురుగా సురక్షబ్లడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదానశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ రక్తదానశిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు70మంది దాతలు రక్తదానం చేయగా స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.గౌస్‌ముద్దీన్‌తో పాటు పదిమంది స్వర్ణకారులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిమిహుసేన్‌వలి, కొలిమిషరీఫ్,మాబులాల్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు మజ్జిగ లస్సి పంపిణీ

**– లక్షలాది మంది భక్తుల సౌకరా ్యర్థం ప్రత్యేక శ్రద్ధ చూపిన రాష్ట్ర మంత్రి బీసీ**
**– టీడీపీ నందా ్యల పార్లమెంట్ వాణిజ ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య**



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటిలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్ల దేవస్థానం నందు రెండవ రోజు మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు లక్షలాది సంఖ ్యలో శ్రీ స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారని ఆలయ కార ్యనిర్వహణాధికారి బి.చం ద్రుడు, ఆలయ ప్రధాన అర్చకులు మహేష్‌శర్మ, సత్యనారాయణ శర్మ, లోకనాథ్ శర్మలు తెలిపారు. ఈ మేరకు భక్తుల సౌకరా ్యర్థం రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడంతో మీడియా ద్వారా సమాచారాన్ని తెలుసుకున్న భక్తులు లక్షలాదిగా తరలివచ్చి శ్రీ స్వామి అమ్మవార్లను ప్రశాంత వాతావరణంలో దర్శించుకున్నారు.

**నిర్విరామంగా రెండవ రోజు కొనసాగిన మజ్జిగ పంపిణీ :** రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు వంటి సుదూర ప్రాంతాల నుంచి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సహకారంతో రెండవ రోజు కూడా మజ్జిగ, లస్సి పంపిణీ చేపట్టడం జరిగిందని ప్రపంచ ఆర ్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ ్య విభాగం అధ ్యక్షులు టంగుటూరి శీనయ్య పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లల్లో ఎన్నడులేని విధంగా యాగంటి ఆలయంలోని శ్రీస్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా రాష్ట్ర మంత్రి బీసీ భక్తులకు తమ సొంత నిధులతో లడ్డు ప్రసాదాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో యెన్నం మల్లారెడ్డి, బత్తుల భాస్కర్‌రెడ్డి, టీచర్ నాగరాజు, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, కోడి నాగేష్‌బాబు, యనకండ్ల ఖాదర్, వంకదార ప్రసాద్, తలారి హరి, సాధుకొట్టం బండి వెంకటేశ్వర్లు, సంగు శ్రీనివాసరెడ్డి, హర్ష, రాంబాబు, శేఖర్, తలారి తిరుమలయ్య, మల్లేశ్వరరెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పగడ్బందీగా ఆధార్ సర్వే నిర్వహించాలి

**– ఆధార్ సర్వేలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : ఎంపీడీఓ వరలక్ష్మి**



**హాలహర్వి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త;** గ్రామాల్లో ఆధార్‌కార్డు సర్వే పగడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తలను ఆదేశించారు. గురువారం మండలకేంద్రమైన హాలహర్వి, గూళ్యం గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఆధార్‌కార్డు సర్వేపై సచివాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయం ఉద్యోగులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో అంగనన్‌ఆడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి తిరిగి ఆధార్ కార్డు సర్వేను నిర్వహించాలని సూచించారు. 0-6 సంవత్సరాల్లోపు చిన్నారులకు ఆధార్‌కార్డు లేక అవస్థలు పడుతున్నారని, ఆధార్‌కార్డు లేని చిన్నారుల కోసం హాలహర్విలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు ఆధార్‌కార్డుపై అవగాహన కృపంచి చిన్నారులకు ఆధార్‌కార్డు వివరాలు నమోదు చేయించాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఆధార్‌కార్డు సర్వే వివరాలు తమకు చెప్పాలన్నారు. కొంతమంది అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు ఆధార్‌కార్డు సర్వే నిర్వహించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్, ఈరన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు చందన, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా చికెన్ మేళాకు ఎగబడిన జనం



**గూడూరు,ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ః** గూడూరు పట్టణంలో గురువారం మధ్యాహ్నం షెక్షావలి,వెన్‌కాబ్ చికెన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో చికెన్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ వ్యాధి లేదని ఒక పక్క ప్రభుత్వం సూచిస్తోందని, ఆ నమ్మకాన్ని ప్రజల్లో కల్గించడానికే నేడు గూడూరులో ఉడికించిన కోటి గుడ్లను,చికెన్ వంటకాలను ప్రజలకు ఉచితంగా అందించారు. ఈ శిబిరంలో దాదాపు 2000 మందికి చికెన్ పకోడ,కోడి గుడ్లను అందించడంతో వీటి కోసం స్థానిక ప్రజలు భారీగా ఎగబడ్డారు. ఈ సందర్భంగా చికెన్ షాపు నిర్వాహకులు షెక్షావలి మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రజలు అపోహాలను నమ్మవద్దండని, బర్డుఫ్లూ లక్షణాలు ఈ ప్రాంతంలో లేవని స్థానిక ప్రజలకు విన్నవించారు. ప్రజల్లో నమ్మకం కల్గించేందుకే ఈ మేళాను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నగర పంచాయతీ రెండవ చైర్మన్ లక్ష్మన్న,కౌన్సిలర్లు ఖలీల్ భాష,నందకిశోర్,పత్తిరంగడు,కొండిగేరి గిడ్డయ్య,వెంకటేశ్వర్లు,డ్రైవర్ షెక్షావలి,అలీమ్ భాష, సాలేహ,ఖయూం,రవి ప్రతాప్,దూద్‌వలి,అబ్దుల్లా,పాముల శివ,పకీర్, సిరాజ్,యూత్ ఇలాహి, యూత్ సభ్యులు ఈద్గా బాయ్స్,జూనియర్ ఇళాయి యూత్ సభ ్యలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయపొలాలను సందర్శించిన నంద్యాల డిఏఓ మురళీకృష్ణ

**పగిద్యాల, ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**

ప్రకృతి వ్యవసాయ పద్దతులతో సాగుచేసిన పంటపొలాలను నంద్యాల జిల్లా డిఏఓ మురళీకృష్ణ గురువారం సందర్శించారు. మండల కేంద్రమైన పగిద్యాల పగడం వెంకటేశ్వర్లు 1-50 ఎకరాలలో 35 రకాల పంటలతో వివిధరకాల ఆకుకూరలు ,కూరగాయలు మొక్కజొన్న,కంది మొదలగు పంటలను డిఏఓ మురళీకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఏఓ మాట్లాడుతూ వివిధరకాల పంటలను ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల 90శాతం నీటిని ఆదా చేసుకోవచ్చున్నారు. రైతులు పంటలను సాగుచేచడం వల్ల నిరంతరం ఆదాయం వస్తుందనీ ఆదాయం వచ్చే పంటలనువేసుకోవాలన్నారు. ఈలాంటి పంటలను సాగుచేయడంవల్ల ఆదాయం రావడంతోపాటు భూమి సారవంతమవుతుందన్నారు. భూమిలో అన్ని రకాలపోషక విలువలు పెరిగి పురుగులు తెగుళ్ల నుండి కాపాడుకోవచ్చునీ ఈ విధంగా ఏ గ్రేడుమోడల్ , ఏడిఎం మోడల్స్‌అధిక ఆదాయం పొందవచ్చున్నారు. రైతులు ఈ విధంగా ఆదాయం వచ్చేపంటలను సాగుచేసి నిరంతరం ఆదాయం పొందాలనీ నంద్యాల డిఏఓ మురళీకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపిసిఎన్ఎఫ్ డిపిఎం నరే ంద్రరెడ్డి, ఏడిఏ విజయశేఖర్, ఎఓలు షేక్షావలి, జ్యోతికుమార్, ఏఈఓ, విహెచ్ఓ, విఏఓ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది డిజిటల్, ఎంటి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పీ-4 సర్వే



**ఉయ్యాలవాడ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** మండల పరిధిలోని ఉయ్యాలవాడ, బోడెమ్మనూరు గ్రామాల్లో పేద, నిరుపేదలు ఎంతమంది ఉన్నారు వారికి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు సకాలంలో అందుతున్నాయా లేదా అనే విషయాలపై ప్రధాన మంత్రి నరేంద్రమోధీ పీ-4 సర్వే చేపట్టినట్లు ఎంపిడిఓ ఉమా మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈసందర భ్ంగా ఆయన మాట్లాడుతూ ఉయ్యాలవాడ, బొడెమ్మనూరు గ్రామాల్లో పీ-4 సర్వే ద్వారా ఇప్పటికి 3 వేల జనాభాను గుర్తించినట్లు ఆయన తెలిపారు. పీ-4 సర్వేను మార్చి 3 లోపు పూర్తిచేయాలని పంచాయితీ సెక్రెటరీలకు, విఆర్వోలకు సమాచారం ఇచ్చినట్లు ఎంపీడిఓ ఉమా మహేశ్వర్‌రావు తెలిపారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, విఆర్వోలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సారా వృత్తిని మానుకోవాలి - ఎక్సైజ్ సీఐ లలిత



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** ఆలూరు మండలం కొత్తపేట గ్రామంలో సారా తయారీ వృత్తిని మానుకోని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆలూరు ఎక్సైజ్ సీఐ లలిత సూచించారు. గురువారం కొత్తపేట గ్రామంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నవోదయ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సారా తయారీ, విక్రయాలు మానుకుంటే లంబాడీలకు ప్రభుత్వం స్వయం ఉపాధి పొందేందుకు అవకాశాలు కల్పిస్తుందన్నారు. అలాగే నెరణికి కొండల్లో నాటుసారా బట్టీల పై దాడులు నిర్వహించి 200లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేసినట్లు సీఐ లలిత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నవీన్, కానిస్టేబుల్ విజయ్, మాలా ్యవ్య, సోమేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# దర్జాగా.. దర్జీ బ్రతికేదెన్నడో..?

**- రెడిమెడీ పరిశ్రమతో మారిన టైలర్ల జీవన విధానం.**
**- ప్రభుత్వం వృద్ధ టైలర్లకు పెన్షన్ పథకం అందించాలి.**

**గోనెగండ్ల, ఫిబ్రవరి, 27, ప్రభాతవార్త.** దర్జాగా దర్జీ బ్రతికే రోజులకు చీకట్లు కమ్మాయి. రోజంతా కష్టపడి రెండుజతల బట్టలు కుడితేతప్పా గిట్టాబాటు ధర లేక కడుపుల మార్చుకునే పరిస్థితులు దాపురించాయి. రోజు రోజుకు వస్తున్న నూతన వస్త్రాలంకరణతో రెడిమెడు పరిశ్రమ పుంతలు తోక్కుతుండడంతో దర్జీ జీవన స్థితిగతులను మార్చింది. నాణ్యత లేకపోయిన, జనాన్ని ఇట్లే ఆకర్షిస్తుంతుడడంతోరెడిమెడ్‌పై మక్కువ చూపిస్తున్న జనం దర్జీ కుట్టువైపు చూడడం లేదని టైలర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యన్. నజీర్‌అహమ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు. వస్త్రాలంకరణతో ఆధునీకరణ పూర్తిగా చోటు చేసుకోవడంతో దర్జీకి దర్జాగా బ్రతికే రోజులకు చెల్లు చీటి పడిందిని చెప్పవచ్చున్నారు. చిన్న చిన్న పిల్లలు వద్ద నుంచి వయో వృద్దుల వరకు రెడిమెడ్‌లో తాయారయ్యే వస్త్రాలపై మెజు పెరగడంతో టైలర్ల జీవన విధానానికే ముప్పు వాటిల్లిందన్నారు. రోజులు మారి రెడిమెడ్ విప్లవానికి నాంది రావడంతో వస్త్రాలు కుట్టుంచుకోవాలనే వారు కరువయ్యారని ఆయన అందోళన వ్యక్తం చేశారు. కుట్టుకు అవసరమయ్యే పరికరాల ధరలు పెరగడంతో కుట్టు కులీ గిట్టుబాటు కావడం లేదన్నారు. గతంలో దర్జీలు దర్జాగా బ్రతికేవారని. పండుగలు, పెళ్ళిళ్ళు వస్తే ఏమాత్రం తీరిక దొరకక రాత్రింబవళ్ల పనిచేసిన సమయం సరిపోయేది కాదన్నారు. ప్రస్తుతం పనులు లేక వ్యవసాయ కూలీలుగా పనులకు వెళ్లాల్సి వస్తుందన్నారు. నూతన విధనంలో షర్టులు కాలర్స్ విధానం, బటన్స్, న్యారో, బెల్‌బాటం ప్యాంట్స్ కుట్టించేవార మన్నారు. మహిళా టైలర్లు సైతం నూతనంగా వచ్చే పద్దతులను అనుకరిస్తూ, గౌన్ ్స, పంజాబీ డ్రాస్‌లు, చూడిదర్స్, జాకెట్స్, కుట్టేవార న్నారు. ప్రస్తుతం అయితే రెడిమెడ్ పరిశ్రమలు ఊపందు కోవడంతో తమ టైలర్లకు బొద్దిగా పనులు దూరమై పోట్టకూటికోసం ముంబాయి, బెగుళూరు, సూరత్, వాడి, ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని ఆయన అవేదన వ్యక్తం చేశారు. దర్జీలు దర్జాగా బ్రతికే రోజులు రావాలంటే ఆధునీకతకు అనుగుణంగా రెడిమెడ్ పరిశ్రమలకు టైలర్లను అనుసందానం చేస్తూ ప్రభుత్వం అదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టైలర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం 2009లో జారి చేసిన 86ను అమలు చేస్తూ, రాష్ట్ర టైలర్స్ కో-అపరేటివ్ ఫెడరేషన్‌కు జీవం పోయాలని అయన డిమాండ్ చేశారు. అలాగే వృద్ధ టైలర్లకుపెన్షన్ విదానాన్ని ప్రభుత్వం అమలుచేయాలని డిమాండ్ చేశారు.

**- టైలర్స్ వృత్తిని కోసాగించే బాధ్యత ప్రభుత్వానిదే.. జయమ్మ టైలర్స్**



గోనెగండ్ల దర్జీలు దర్జాగా బ్రతకాలంటే ప్రభుత్వం ప్రోత్సాహం ఎంతో అవసరమని గోనెగండ్ల మండలనికి చెందిన మహిళా జయమ్మ టైలర్ అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కుట్టు కులీలు గిట్టుబాటు కావడం లేదన్నారు. ప్రభుత్వం టైలర్లకు రుణ సౌకర్యాన్ని అందించి నూతన పోకడల ద్వారా వస్త్రాలను తయారుచేసేవిధంగా ఆ వైపుగా శిక్షణలు ఇచ్చి టైలర్లను ఆదుకోవాలన్నారు. అలాగే కేరళ, తమిళ నాడు, పచ్చిమ బెంగాల్ రాష్ట్రల్లో వలే గర్బిణీగా ఉన్నా టైలర్లకు 6నెలలపాటు రూ.4వేల గౌరవ వేతనాన్ని మన ప్రభుత్వం కూడా ఇవ్వని డిమాండ్ చేశారు.

**-టైలర్లను ఆదుకోవడమే బాధ్యతః టైలర్స్ అసోసియోషన్ జిల్లా కార్యదర్శి యన్, నజీర్ అహమ్మద్ గోనెగండ్ల.**



టైలర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి యన్. నజీర్ అహమ్మద్ మాట్లాడుతూ రోజురోజుకు బ్రతుకు భారమై జీవిన విధానంతో పోరాడుతున్న టైలర్లను అదుకోవడమే బాద్యతగా తమకు చేయుతగా ప్రభుత్వం కూడ టైలర్లను అదుకునేందుకు రుణసౌకర్యాన్ని ఏర్పాటు చేసి జీ.ఓ 86ను పక్కగా అమలుచేస్తూ, టైలర్లకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలని అయన డిమాండ్ చేశారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలి



**ప్యాపిలి ఫిబ్రవరి27ప్రభాతవార్త:** వ్యవసాయసాగులో రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించాలని డోన్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అశోక్ వర్ధన్ కోరారు. మండలంలోని చంద్రపల్లె గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు రసాయనాల వాడకం తగ్గించి, సేంద్రీయ ఎరువులను రైతులు వినియోగించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను రైతులు పాటించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయన్నారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని చేస్తున్న రైతులను అభినందించారు. పురుగు మందులు వాడకుండ ద్రవ, ఘన జీవామృతం వంటి జీవ ఉత్ప్రేరకాలు ఉపయోగించి పండించిన వ్యవసాయ ఉత్పత్తులను మాత్రమే ప్రజలు వినియోగించాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై గ్రామంలో పనిచేస్తున్న ఐసిఆర్పీలు రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రకృతి వ్యవసాయం కోసం ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజేష్, హార్టికల్చర్ ఆఫీసర్ కళ్యాణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాస్టర్ ట్రైనర్ రామాంజ నేయులు, యూనిట్ ఇన్చార్జ్లు, మోడల్ మేకర్స్, ఐసిఆర్పీలు, ఎన్ఎఫ్ ఇంటర్న్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డీఏ లు, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించండి



**ఆదోని ఫిబ్రవరి27 ప్రభాతవార్త.** స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం దగ్గర జరిగిన సమావేశంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్. గోకారి, జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కె.జనార్దన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరంకు చొరవ చూపకపోవడం శోచనీయమన్నారు. కావున వెంటనే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెండింగ్ డిఏ లు.30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే పీఆర్సీ అమలు ఆలస్యమైనందున వెంటనే 12వ పిఆర్సీ కోసం కమిటీని వేసి 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. ప్రతి పిఆర్సీ కమిటీ ఏర్పాటు చేయడంలో ఆలస్యం జరగడం వలన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్ ఆర్థికంగా నష్టపోతున్నారని పెరుగుతున్న ధరలకనుగుణంగా డిఏ లు పెంచకపోవడం వలన పెరిగిన ధరలతో ఇబ్బందులు పడుతున్నారన్నారని, వెంటనే పెండింగ్ డిఏలు ,30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబందించిన పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు..లేని పక్షంలో త్వరలోనే ఉద్యమ కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు షణ్ముర్తి, షఫీ, కె.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బండలాగుడు పోటీల్లో విజేత సాతర్ల

**క్రిష్ణగిరి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త**



శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని చుంచు ఎర్రగుడి రామలింగేశ్వరుడి దేవాలయం ఆవరణంలో గురువారం రోజు బండలాగుడు ఎద్దుల పందెం పోటీలను పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ ప్రారంభోత్సవం చేశారు. ఈ పోటీల్లో తెలంగాణ రాష్ట్రంనకు చెందిన గద్వాల జిల్లా, సాతర్ల గ్రామానికి చెందిన హర్షత్ బాషా, అబ్దుల్ భాషా ఎద్దులు 5250 మీటర్లు లాగి మొదటి స్థానంలో నిలిచాయి. అలాగే రెండవ స్థానంలో కర్నూలు జిల్లా తాండ్రపాడు గ్రామానికి చెందిన చిన్నరత్నం ఎద్దులునిలిచాయి. మూడవస్థానంలో మల్యాల గ్రామం, పందికోన గ్రామానికి ట్రైడర్స్, షేక్‌మైమున్నా ఎద్దులు నిలిచాయి. నాలుగవ స్థానంలో నంద్యాల జిల్లా కొణిదెల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు ఎద్దులు నిలిచాయి. ఐదవస్థానంలో కోడుమూరు మండలం వర్కూరు గ్రామానికి చెందిన తలారి రామచం ద్ర ఎద్దులు నిలిచాయి. వీరికి బహుమతులను రూ40వేలు, 30వేలు, 20వేలు, 10వేలు, 5వేలు అందజేశారు. ఈ ప్రైజులను అన్నింటికి శేఖర్ గౌడు అందజేశారు. ఈ ఉత్సవాలను తిలకిం చడానికి గ్రామస్తులతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన వారందరికి అన్నప్రసాదాలను పాయసం లడ్డుమాజీ యం.పి.టి.సి కత్తి నాగేశు, మిగతా మొత్తం ఖర్చును ఉత్సవ కమీటీ సభ్యులు భరించి భక్తులకు అన ్నదానం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు ప్రకాశ్‌గౌడు, పుల్లయ్య, మాజీ సర్పంచు రామాంజి నేయులు, బొట్టె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలి

**దేవనకొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



బుడగ జంగాల కాలనీలో సిసిరోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని జనసేన పార్టీ నాయకులు ఎ ఉచ్చీరప్ప, బి రామాంజనేయులు, బుడగ జంగాల కాలనీవాసులు జంగాల సిద్దయ్య, లక్ష్మీ నరసింహ, గిడ్డయ్యలు అన్నారు. గురువారం జనసేన నాయకులు కాలనీవాసులతో కలిసి పంచాయతీ కార్యదర్శి రఫిక్, సర్పంచ్ మాల బండ్లయ్యలకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవనకొండలోని బుడగ జంగాల కాలనీ నందు గత 30ఏళ్ల నుండి డ్రైనేజీ కాలువలు, సిసిరోడ్లు లేక కాలనీవాసులు దుర్భరమైన పరిస్థితి అనుభవిస్తున్నారన్నారు. దీంతో దోమలు, దుర్గంధంతో అనారోగ్యాల పాలవుతున్నారని, సిసిరోడ్లు లేక వర్షాకాలంలో బురదమయంగా మారుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి తక్షణమే వరిముక్కల రోడ్డుకు ఉన్నటువంటి డ్రైనేజీ మురికి కాలువను ఏర్పాటు చేయాలని అలాగే బుడగ జంగాల కాలనీ నందు సిసిరోడ్లు, మురికి కాలువను ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బుడగ జంగాల కాలనీవాసులు బాబు, వీరేష్, పరశురాం, మహేష్, పెద్ద ఎల్లయ్య, బసవరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**దేవనకొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**

ఆలూరు నియోజకవర్గంలోని ఆస్పరి మండలం బిల్లేకల్ గ్రామంలో బోయ ఉచ్చీరప్ప గుడిసె మంటల్లో పూర్తిగా కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5వేలు నగదు, బియ్యం ప్యాకెట్ ఇవ్వడం జరిగింది. అలాగే ప్రభుత్వం తరుపున సహాయం అందేలా అధికారులతో మాట్లాడి సమాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉచ్చీరప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**ఆస్పరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని బిల్లేకల్లు గ్రామంలో బోయ ఉచ్చీరప్ప అనే రైతుకు చెందిన ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో అగ్ని ప్రమాదం సంభవించి ఇంటో ఉన్న నిత్యావసర వస్తువులతో సహ బంగారు, నగదు, ద్విచక్ర వామానం కాలి బూడిద అయ్యాయని భాధితుడిని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే సిపిఐ బృందం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి భాధితుడిని పరామర్శించి సిపిఐ పార్టీ తరుపున రూ.5 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.నాగేంద్రయ్య. మండల కార్యదర్శి బి.విరుపాక్షి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శిలు లక్ష్మన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుసంఘం నేత పరమేష్‌ను తక్షణమే అరెస్టు చేయండి

**- పోలీస్‌స్టేషన్ ముందు బాధితుడు నిరసన**

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** నకిలీ ఇంటి పట్టాలతో తనను మోసం చేసిన సిపిఎం రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు పరమేష్‌ను తక్షణమే అరెస్టు చేయాలని పెద్దకడుబూరు గ్రామానికి చెందిన బాధితుడు బోయ నరసింహులు గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ముందు నిలబడి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితుడు నరసింహులు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన రైతు సంఘం నాయకుడు వడ్ల పరమేష్ ఆచారి తనకు ఇంటి పట్టాలు ఇప్పిస్తామని రూ.2లక్షల80వేలు తీసుకుని నకిలీ ఇంటి పట్టాలు ఇచ్చి తనను మోసం చేశాడని ఇందుకు సంబంధించి అతనిపై కేసు కూడా నమోదైందన్నారు. అయితే తనకు న్యాయం చేయకుండ దర్జాగా గ్రామంలో తిరుగుతూ తననే బెదిరిస్తున్నాడని వాపోయారు. రైతుసంఘం నేత పరమేష్‌పై కేసు నమోదు చేసి ఎందుకు అరెస్టు చేయడం లేదని ఎస్ఐ నిరంజన్‌రెడ్డిని బాధితుడు ప్రశ్నించారు. తనలాంటి అమాయకులను ఎందరినో మోసం చేసి ఒక్కొక్కరి నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసుకున్నాడని అలాంటి వ్యక్తిని అరెస్టుచేసి జైలుకు పంపాలని బాధితుడు పోలీసులను కోరారు. తనకు న్యాయం జరుగకపోతే ఎంతటిదాకైనా వెలతానన్నారు.

# మృతుడికి నివాళులర్పించిన టిడిపి నాయకులు

**మంత్రాలయం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**



నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంకు చెందిన టిడిపి నాయకులు మడ్డిపాలు అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. సమాచారం తెలుసుకున్న టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి సోదరుడు రఘునాథ్‌రెడ్డి మృతిచెందిన నాయకుడి కుటుంబాన్ని పరామర్శించాడు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం చేశారు. మృతిచెందిన కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వీరివెంట టిడిపి సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వరదరాజు, గోల్డ్‌షాపు నరసింహులు, ఎస్ఎంసి ఛైర్మెన్ మడ్డి నరసింహులు, గుడిసె రాజన్న, మడ్డి డేవిడ్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 4న జాబ్ మేళా

**నందికొట్కూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మార్చి 4వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఆర్.సునీత తెలిపారు. గురువారం జాబ్ మేళా ఫ్లైయర్‌ను విడుదల చేశారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతు జాబ్ మేళాలో ఫాక్స్‌కాన్ ప్రైవేట్ లిమిటెడ్, ఆర్.కె.ల్యాండ్ ప్రాజెక్ట్, నవభారత్ ఫర్టిలైజర్స్ అనే మూడు కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని కావున 10వ తరగతి, ఐటిఐ డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, పీజి పూర్తి చేసిన అర్హులైన వారందరు పాల్గొన వచ్చునని కావున ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంత్‌రెడ్డి, స్కిల్ హబ్ కో-ఆర్డినేటర్ సి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకు 9154830286, 9182217075 పోన్లకు సంప్రదించాలన్నారు.

# వృద్ధాశ్రమానికి నీళ్ల నీళ్ల ట్యాంక్ విరాళం

**ఆత్మకూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఎస్సార్ బిసి కాలనీలో మానవతా నిలయం వృద్ధాశ్రమం కు ఆత్మకూరు పట్టణానికి చెందిన వ్యక్తి తన కుమారుడి పుట్టినరోజు సందర్భంగా 500 లీటర్ల సామర్థం గల నీళ్ల ట్యాంకును విరాళంగా అందజేశార నీ నిర్వాహకుడు యుగంధర్ తెలియజేశారు వివరాల్లోకి వెళితే ఆత్మకూరు పట్టణానికి చెందిన మక్బూల్ బాషా అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా కుమారుడి పుట్టినరోజు వేడుకలను వృద్ధాశ్రమంలో జరుపుకుంటూ తన శక్తి మేరకు వృద్ధులకు సహాయ సహకారాలు అందించేవారు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు నీళ్ల ట్యాంక్ అవసరం ఉందని గుర్తించిన ఆ వ్యక్తి తన కుమారుడి ఈ పుట్టినరోజు వేడుకకు నీళ్ల ట్యాంకును విరాళంగా అందజేశారన్నారు ఈ సందర్భంగా దాత మక్బుల్ సమస్త నిర్వాహకుడు యుగంధర్ మాట్లాడుతూ వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ మానవత్వం కలిగి ఉండాలని తమ శక్తి మేరకు సహాయ సహకారం అందించి వారిని ఆదుకోవాలని అన్నారు ఇలాంటి శుభ కార్యక్రమాలను వృద్ధుల మధ్య జరుపుకొని వారికి కుటుంబ సభ్యులు లేని లోటును తీర్చి వారి మనసును ఆనందింప చేయడం శుభ పరిణామంగా చెప్పారు మానవతా నిలయం వృద్ధాశ్రమానికి తమ వంతుగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం అందిస్తున్న ప్రతి ఒక్కరికి పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# ఫార్మర్ యూనిక్ ఐడి కోసం రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**దేవనకొండ, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



మండలంలోని రైతులు ఫార్మర్ యూనిక్ ఐడి కోసం రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ మండలంలో ఫార్మర్ యూనిక్ ఐడి కోసం దాదాపు 1200మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగిందన్నారు. ఇంకా 5వేల మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సి ఉందన్నారు. కావున రైతులు వెంటనే రైతు సేవా కేంద్రాల దగ్గరకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆయన తెలిపారు.

# మతి స్థిమితం లేని అభాగ్యులను నిరాశ్రయుల షెల్టర్ హోమ్ తరలింపు

**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త:**



పట్టణంలోని వివిధ ప్రాంతాలలో మతిస్థిమితం(పిచ్చివాళ్ళు) లేక ఎక్కడ పడితే అక్కడ తిరుగుతున్న నిరాశ్రయులను గుర్తించి పట్టుకొని కడప లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ హాస్పటల్‌కు అంబులెన్స్ ద్వారా తరలించారు. గురువారం కడప మనో బింధు ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ పుత్తా శివారెడ్డి, నంద్యాల స్టార్ సోసైటి కార్యదర్శి జి.సుబ్బరాయుడు మానవత్వం చాటుకొని నంద్యాలలో ఆరుమందిని పట్టుకొని వారి ఆరోగ్య రిత్యా కడప ఇన్స్‌ట్యూట్ తరలించి అక్కడ వైద్య పరీక్షలు చేసి మందుల ద్వారా నయమ చేసివారి భంధువులకు అప్పగిస్తారని, ఎక్కడైనా ఇలాంటి వారిని గుర్తించి మనో బంధు ఫౌండేషన్‌కు సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సురేష్, విల్సన్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి సెంటర్‌కు నీటి సౌకర్యం కల్పించండి

**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పెద్దకడుబూరులో 6వ నెంబర్ అంగన్‌వాడి సెంటర్‌కు మంచినీటి సౌకర్యం కల్పించి చిన్నారుల దాహార్తిని తీర్చాలని అంగన్‌వాడి కార్యకర్త చిట్టెమ్మ తహశీల్దార్ గీతా ప్రియదర్శినికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడి సెంటర్‌కు వచ్చే గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలకు గ్రామ పంచాయతీ వారు తాగునీటి పైప్‌లైన్ వేశారని అయితే అదే పైప్‌లైన్‌కు అక్రమంగా ప్రజలు కనెక్షన్లు వేసుకోవడం ద్వారా తమ సెంటర్‌కు నీళ్లు రావడం లేదని ఆ అక్రమ కనెక్షన్లు తొలగించి సెంటర్‌కు నీటిసరఫరా అయ్యేవిధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. తక్షణమే నీటి సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టి చిన్నారుల దాహార్తిని తీర్చాలని కోరారు.

# వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవ వేడుకలు

**క్రిష్ణగిరి, ఫిబ్రవరి27, ప్రభాతవార్త**



మండలంలోని చుంచు ఎర్రగుడి, లక్కసాగరం, కంభాలపాడుతో పాటు మిగతా అన్ని గ్రామాల్లో శివపార్వతుల కల్యాణోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. చుంచు ఎర్ర గుడి నందు జరిగే వేడుకలకు పత్తికొండ ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్ పాల్గొని వేడుకల ను తిలకించారు. అలాగే లక్కసాగరం జరిగిన వేడుకల్లో మాజీ కె.డి.సిసి చైర్మన్ లక్కసాగ రం లక్ష్మిరెడ్డి అధ్వర్యంలో వేడుకలు జరిపించారు. బుధవారం రాత్రి అంతా జాగరణ చేసి ఉదయం శివపార్వతులకు వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ కల్యాణం జరిపించారు. ఈ వేడుకల్లో చిన్న, పెద్ద తేడా లేకుండా గ్రామంలోని అందరు వచ్చివేడుకలను తిలకించి స్వామివారి కాయ కర్పూరాలు సమర్పించి వారి మొక్కలు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు. లక్కసాగరం నందు లక్ష్మిరెడ్డి బ్రదర్స్ అన్నదానం చేశారు. చుంచు ఎర్రగుడి నందు భోజనాలు గ్రామస్తుల సమాకారంతో పంపిణీ చేశారు..

# శ్రీగిరి క్షేత్రంలో కామేశ్వరి..పరమేశ్వరుల కళ్యాణం



**ఆస్పరి, ఫిబ్రవరి, 26, ప్రభాతవార్త:** మహాశివరాత్రి సంధర్భంగా మూడు రోజుల పాటు జరిగే శ్రీపంచలింగేశ్వరస్వామి ఉత్సవాలలో భాగంగా బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీపంచలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వాహకులు శ్రీనివాసనాయన, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో కామేశ్వరి. పరమేశ్వరుల కళ్యాణం అత్యంత వైభోవంగా వేదపండితుల మంత్రోచ్చరణలు, భాజభజంత్రీలతో జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుప్రక్కల గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి 12 గంటలకు లింగోధ్భవ సమయంలో జ్యోతిని వెలిగించారు. అనంతరం స్వామివారికి ఆలయంలో నాలుగు గంటలకు గంగపూజ, గురుబిడ్డలకు కంకణధారణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పసంచ్ వెంకటేష్, ఎం.పి.టి.సి.లక్ష్మీ, గ్రామ పెద్దలు భీమన్న, గురుజి, నాగ్య, వెంకటేష్, వీరేష్ మూకన్న, దాసు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాలను సందర్శించిన బిజెపి నాయకులు

**ఆదోని రూరల్ ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానికంగా ఉన్న ఆరెకల్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను బిజెపి నాయకులు గురువారం సందర్శించి ఉపాధ్యాయులతో మరియు విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి ఆదూరి విజయ్ కృష్ణ బిజెపి కర్నూలు జిల్లా కార్యదర్శి రమాకాంత్ మాట్లాడుతూ రెండు వారాల క్రిందట గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మా ఆదోని శాసనసభ్యులు పార్థసారకి తమ పాఠశాలలో నీరు లేక విద్యార్థినిలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని వీలైనంత త్వరగా సమస్య పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చినారు. ఈ విషయమై ఆ రోజున వెంటనే ఎమ్మెల్యే స్థానిక ఎంపీడీవో గారికి ఫోన్ ద్వారా సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు, అనంతరం ఈ విషయాన్ని ఫాలోఅప్ చేయవలసిందిగా బిజెపి నాయకులకు సూచించారు అని తెలిపారు. గత రెండు వారాలుగా మేము ఎంపీడీవో మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఈ విషయమై పలుసార్లు సంప్రదించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నామని, అధికారుల సైతం గడిచిన 10 రోజుల్లో మూడుసార్లు గురుకుల పాఠశాలను సందర్శించి బోరుపాయింట్లను వెతికినారు, అయినప్పటికీ అన్ని బోరు పాయింట్లు ఫెయిల్ అయితు వస్తున్నాయని తెలిపారు, ఒక్క బోర్ లో మాత్రం ఒక్క ఇంచు నీరు లభించిందని త్వరలోనే పైప్లైన్ ద్వారా గురుకుల పాఠశాలకు నీటి సరఫరా సాగిస్తామని అన్నారు. అనంతరం విద్యార్థినీలతో మరియు ఉపాధ్యాయినిలతో పలు విషయాలపై చర్చించినారు. ఎప్పటికప్పుడు ఈ సమాచారాన్ని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి గారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వాల్మీకి సాయి ప్రసాద్, ధను, తాయన్నా, నరసింహులు, అనిల్, రసూల్, తిరుమల్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు ఎత్తివేతపై విద్యార్థి సంఘం ఆందోళన..

**- పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల మధ్య ఉన్న డంపింగ్ యార్డును తొలగించాలి..**
**- సబ్ కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్..కార్యదర్శిపై ఫిర్యాదు..**

**కోసిగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



ఒకవైపు ప్రాథమిక పాఠశాల, మరోవైపు మూడు అంగన్‌వాడీ కేంద్రాలు, మరోవైపు సమీకృత బాలుర వసతి గృహం మధ్య అపరిశుభ్రంగా ఉన్న డంపింగ్ యార్డును ఎత్తివేయాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ ్వర్యంలో ఆందోళన చేపట్టారు..గురువారం కోసిగి నడిబొడ్డున ఉన్న స్కూల్ ప్రాంగణంఆవరణంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డు వల్ల విద్యార్థులు పలు అవస్థలు పడుతున్న నేపథ్యంలో విద్యార్థి సంఘాల నాయకులైన ఈరేష్ ఆధ్వర్యంలోఅలసత్వం ప్రదర్శిస్తున్న మేజరు గ్రామ కార్యదర్శిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసారు..ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ఈరేష్ మాట్లాడుతూఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో దశల వారిగా ఈ డంపింగ్ యార్డు ఎత్తివేతపై ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు.. అలాగే ప్రజాప్రతినిదులకు సైతం వినతి పత్రాలను అందించినప్పటికి సంబందిత అధికారులు ఈ డంపింగ్ యార్డును ఎత్తివేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారనా ్నరు.. అయితే ఇటీవల ఈ ప్రాంతాన్నిపరిశీలించడానికి వచ్చిన ఆదోని సబ్ కలెక్టర్ పాఠశాలల మధ్య ఉంటున్న డంపింగ్ యార్డును తొలగించాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నానరు.. కాగా ఈ విషయంలో సబ్ కలెక్టర్ ఆదేశాలు కూడా సంబందిత అధికారులు బేఖాతర్ చేయడమే కాకుండా తమకు ఎలాంటి ఉత్తరు ్వలు అందలేదనిచెప్పడం ఎంత వరకు సమంజసమన్నారు..ఈ ప్రాంతంలో మూడు అంగన్‌వాడీ కేంద్రాలు, ఒక ప్రాథమిక పాఠశాల, సమీకృత హాస్టల్, అలాగే గ్రంథాలయంఉన్నాయి.. వీటిలో ఉండే విద్యార్థులు ఆడుకోడానికి వస్తే డంపింగ్ యార్డు వల వస్తున్న కంపుతో పిల్లలు అనారోగ్యపాలవుతున్నారని తెలిపారు..ఇక ఈ ప్రాంగణంకుసంబందించి ప్రధాన గేటేను ఏర్పాటు చేస్తున్నప్పటికి ఈ డంపింగ్ యార్డు వల్ల పిల్లలకు ఇబ్బందికరమైన పరిస్థితులు నెలకున్నాయని, ఈ విషయంలో ఎలాంటిరాజీ లేకుండా దశల వారిగా ఆందోళన చేపడుతామన్నారు.. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి కోసిగిలో వృధాగా ఉండి కంపుకొడుతున్న డంపింగ్ యార్డునుతొలగించి అక్కడే చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యాలను కాపాడి సంరక్షించాల్సిందిగా డిమాండ్ చేసారు.. అనంతరం డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని మేజరు కార్యదర్శితిరుమలేశ్వరరెడ్డికి అందించారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు మురళీ, ప్రసాద్, శ్రీధర్, వీరేంద్ర, శివ, యల ్లప్ప, కృష్ణమోహన్, అనిల్‌హాస్టల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

# హోరాహోరిగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్తః** మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని నల్లమల అటవీప్రాంతంలో వెలసిన ఓంకార, కృష్ణనంది, శివనంది ఆలయాల్లో రాష్ట్రస్థాయి ఎడ్ల బలప్రదర్శన హోరాహోరిగా జరిగాయి. ఓంకారంలో న్యాక్యాటగిరి విభాగంలో నిర్వహించి పోటీల్లో పెద్దకొట్టాల గ్రామానికి చెందిన కేశవరెడ్డి వృషబాలకు ప్రథమ బహుమతి, గొల్లపల్లి గ్రామానికి రాంచరణ్ వృషబాలు ద్వితీయ బహుమతి, పల్లె మోహన్‌రెడ్డి వృషబాలు తృతీయ బహుమతి, చల్లా వెంకట వృషబాలకు 4వ బహుమతి నిర్వాహకులు పల్లె ఈశ్వర్‌రెడ్డి, అనె ్నం శంకర్‌రెడ్డి విజేతలకు నగదు బహుమతి అందజేశారు. కృష్ణనందిలో పాలపండ్ల ఎడ్ల బలప్రదర్శన నిర్వహించారు. ఈపోటీల్లో విజేతలుగా హరినాధరెడ్డి వృషబాలు ప్రథమ బహుమతి, ప్రభాకర్‌రెడ్డి వృషబాలకు ద్వితీయ బహుమతి, గిత్తా నాగేశ్వర్‌రావు వృషబాలకు తృతీయ బహుమతి, ప్రమిలమ్మ వృషబాలకు నాల్గవ బహుమతి, మస్తాన్ వృషబాలకు ఐదవ బహుమతిలు పొంది విజేతలకు నగదు బహుమతులను ఆయుర్వేద వైద్యులు భరద్వాజ శర్మ, వెంగల్‌రెడ్డి పేట శ్రీనివాసలు, తోట శివయ్య, తోట శ్రీనివాసులు, రామకృష్ణ తదితరులు విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. శివనందిలో నిర్వహించిన బండలాగుడు పోటీల్లో అక్షరరెడ్డి వృషబాలు మొదటి బహుమతి, నారాయణరెడ్డి వృషబాలకు రెండవ బహుమతి, జగదీష్ నాయుడుకు మూడవ బహుమతి, ప్రసాద్, ప్రతాప్ వృషబాలు నాల్గవ బహుమతి, నరసయ్యాయాదవ్ వృషబాలకు ఐదవ బహుమతి గెలుపొందినట్లు నిర్వాహకులు మద్దిగారి మదన్‌భూపాల్, పాపయ్య, పుష్పరాజ్‌లు తెలిపారు. చలమయ్య, మల్లిఖార్జున గౌండ వలి, ఎల్లయ్య, మురళీ, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

# వగరూరు చెరువులో.. అక్రమ తవ్వకాలు..!

- మూడు రోజులుగా సాగుతున్న మట్టిదందా
- పదుల సంఖ్యలో ట్రాక్టర్లు,జెసిబితో తవ్వకాలు





**మంత్రాలయం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** రైతులకు సాగునీరు అందించి సంవత్సర కాలంలో రెండు పంటలు పండించి రైతులను ఆదుకోవాలనే సదుద్దేశంతో మండల పరిధిలోని వగరూరు గ్రామంలో ప్రభుత్వం చెరువును తవ్వించి సాగునీరు అందిస్తోంది.సుమారు 420 ఎకరాలు విస్తీర్ణంలో2200 ఎకరాలకు సాగునీరు అందించాలనే ఏసంకల్పంతో 2009వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో నిర్మించారు. అప్పటినుండి వగరూరు,వి.తిమ్మాపురం, బూదూరు తదితర గ్రామాల ప్రజలు,రైతులు రెండుపంటలు పండిస్తూ జీవిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ చెరువు అక్రమార్కులకు వరంగా మారింది.ఈ చెరువులో యథేచ్ఛగా మట్టిని తవ్వుతూ అమ్ముకుంటున్నారు. తద్వారా రూ.లక్షల అక్రమంగా సంపాదిస్తున్నారు.గత మూడురోజులుగా మట్టి తవ్వకాలు యథేచ్ఛగా జరుగుతున్నట్లు గ్రామప్రజలు,రైతులు ఆరోపిస్తున్నారు.పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లు,జెసిబితో పట్టపగలు, రాత్రి సమయాల్లో చెరువును తవ్వేస్తున్నారు. ముఖ్యంగా గ్రామంలోని సిసిరోడ్లకు ఇరువైపులా మట్టి వేయాలనే సాకుతో ఈ మట్టిని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఒక ట్రాక్టర్ రూ.1000 నుండి రూ.1500 విక్రయిస్తున్నారు.మట్టిని తవ్వాలంటే ప్రభుత్వానికి చలానా కట్టి తవ్వకాలు జరపాలని నిబంధనలు ఉన్నా ట్రాక్టర్‌ల యజమానులు మాత్రం ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండా తవ్వకాలు జరుపుతున్నారు.ఈ ట్రాక్టర్‌లు చెరువు సమీపంలో ఉన్న పొలాలగుండా వెళ్ళడంతో రైతుల పొలాలు సాగుకు పనికిరాకుండా పోతున్నాయి.చెరువులో మట్టిని ప్రభుత్వ అనుమతితో తవ్వడానికి అధికారులు రెండు ఎకరాలను కేటాయించారు.అయితే అక్రమార్కులు అక్కడ తవ్వకుండా రైతుల పొలాల్లోనే తవ్వుతుండడంతో మా పొలాలను ఎలా కాపాడుకోవాలంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు.రైతుల పొలాల్లో దాదాపుమనిషిలోతు వరకు తవ్వి వదిలేశారు. ప్రస్తుతం అటువంటి భూములు సాగుకు పనికిరాకుండా పోయాయి.చెరువుకు ప్రధాన రోడ్డునుండి 300 మీ.వరకు ఎటువంటి తవ్వకాలు జరుపరాదని, తవ్వకాలు జరిపితే చెరువుకు గండిపడే అవకాశాలు ఉన్నాయని అధికారులు తెలియజేసినా అక్రమార్కులు పట్టించుకోవడం లేదు.చెరువు ఆనకట్ట సమీపంలోనే మట్టి తవ్వకాలు జరపడంతో చెరువు ఆనకట్టకు గండిపడే అవకాశాలు మెండుగా ఉన్నాయని నిపుణలు పేర్కొంటున్నారు. చెరువులో ఇంత యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతుంటే సంబంధిత జిఆర్‌పి (గురురాఘవేంద్ర ప్రాజెక్ట్) అధికారులు మాత్రం నిద్రావస్థలో ఉన్నారు.ఇరిగేషన్ డిఈ,సూపర్‌వైజర్‌లు మాత్రం చెరువును పరిశీలించిన దాఖలాలు లేవు.ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులో కొనసాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని గ్రామ ప్రజలు,రైతులు కోరుతున్నారు.ఈ విషయంపై మంత్రాలయంతహశిల్దార్ రవిని ప్రభాతవార్త వివరణ కోరగా ఇరిగేషన్ అధికారులకు సమాచారం అందించి చెరువులో అక్రమ మట్టి తవ్వకాలను అరికడతామనితెలియజేశారు.

# కన్నుల పండువగా రామలింగేశ్వరుడి రథోత్సవం



**నందవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురుజాల శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయ అవరణలో సాయంత్రం నిర్వహించిన రథోత్సవం కన్నులపండువగా జరిగింది. అంతకుముందు అర్ధరాత్రి శివపార్వతుల కళ్యాణం నిర్వహించి భక్తులకు కనువిందు చేశారు. రథోత్సవం సందర్భంగా భక్తులు వేలాదిగా తరలివచ్చి హరహర మహాదేవ అంటూ నినాదాలు చేయడంతో గురుజాల గ్రామం శివనామస్మరణతో మారుమోగింది. రథోత్సవం ప్రారంభం కంటే ముందు పురోహితులు వివిధ రకాలుగా హోమాలతో పాటు పార్వతీపరమేశ్వర ఉత్సవ విగ్రహాలకు అభిషేకం, కుంకుమార్చన వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈరథోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. గురుజాల గ్రామపురవీధులన్ని హరినామ స్మరణతో నిండిపోయాయి. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బి వి జయనాగేశ్వర్‌రెడ్డి రథోత్సవానికి పూజలు చేపట్టారు. ఈకార్యక్రమంలో రూరల్ సిఐ ఎమ్మిగనూరు రూరల్ సిఐ మధుసూధన్‌రావు స్థానిక ఎస్ఐ శ్రీనివాసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌సిబ్బందితో ప్రత్యేక చర్యలు చేపట్టారు. అదేవిధంగా నందవరం మల్లిఖార్జునస్వామి దేవాలయం నందు మాచాపురం శివాలయాల్లో రథోత్సవం ఘనంగా నిర్వహించారు. వైసీపీ నాయకుడు మాజీ దేవాలయ ధర్మకర్త నరసింహారెడ్డి గ్రామ సర్పంచ్ వీరస్వామి పెద్ద నరసింహులు, చిన్న నరసింహులు, గురుజాల టిడిపి నాయకులు శివారెడ్డి, రాజేష్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, దేశాయ్, గురు రాజారావు, ఖాశీం వలి శ్రీనివాసరెడ్డి, వెంకటరామిరెడ్డి, జబ్బర్, కిశోర్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అప్పులు తీర్చలేక రైతు ఆత్మహత్య..!

**కోసిగి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



పంటసాగు కోసం చేసిన అప్పులను తీర్చలేక తిక్కయ్య(51) అనే రైతు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు.. మండల పరిధిలోని జుమ్మలదిన్నె గ్రామానికి చెందిన బి.టి తిక్కయ్య అనే రైతు తనకున్న చిన్నపాటి పొలంను సాగుచేసుకుంటూ పంటల కోసం చేసిన అప్పులు అధికమయ్యాయి.. పంటలు చేతికి రాకపోవడంతో అప్పులు అలాగే మిగిలిపోయాయి.. దీంతో మనస్థాపానికి గురై రైతు తిక్కయ్య గురువారం రాత్రిఇంట్లో ఉన్న పురుగుల మందును సేవించి అక్కడే నిద్రించాడు. తీరా శుక్రవారం తెల్లవారు జామున ఇంట్లో ఉన్న వారు లేపడానికి ప్రయతిన్నంచగా పక్కనేపురుగుల మందు డబ్బ కనిపించింది.. గమనించిన కుటుంబీకులు వెంటనే కోసిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారు.. అక్కడి నుండి ఆదోనికి108 అంబులెన్సులో తరలించారు.. అక్కడ కోలుకోలేక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.. మృతుడు తిక్కయ్యకు భార్య మాదేవి, ఒక కొడుకు,ఇద్దరు కూతుర్లు ఉన్నట్లు, అప్పులతోనే తనభర్త మృతిచెందాడని భార్య విలపించింది.. ప్రభుత్వం తమ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు..

# రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోంది - మాజీ ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె, ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అడ్డుపెట్టుకుని ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారి పై అక్రమ కేసులు బనాయించడం జరుగుతుందని తెలిపారు. వేలాది మంది కార్యకర్తల పైన అక్రమ కేసులు బనాయించడమే కాకుండా జైలుకు పంపించడం జరిగిందని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లో గచ్చిబౌలి ప్రాంతంలో నివాసముంటున్న ప్రముఖ సినీ రచయిత, దర్శకుడు అయినటువంటి పోసాని కృష్ణమురళిని కూడా రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగంగా టీడీపీ కార్యకర్తలతో అక్రమ కేసులు బనాయించి అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. మహా శివరాత్రి పర్వదినాన కూడా రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క నియంత పాలనకు అద్దం పడుతోందన్నారు. పోసాని మురళీకృష్ణ గత నాలుగు నెలల క్రితమే పార్టీకి స్వస్తి చెబుతున్నట్లు పత్రిక ప్రకటన కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కనుసన్నల్లో నడుస్తున్న రెడ్‌బుక్ రాజ్యాంగంలో భాగంగా టీడీపీ నాయకుల ఫిర్యాదుతో బట్టబయలైందని చెప్పారు. చంద్రబాబు నాయుడు అవలంభిస్తున్న నియంతృత్వ పాలన పై ఎవరైనా అడిగినా, నిలదీసినా కూడా అక్రమ కేసులతో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య పాలన ఇది రాజ్యాంగాని ఖూనీ చేయడమేనని చెప్పారు. గౌరవ హైకోర్టు కూటమి ప్రభుత్వానికి మొట్టికాయలువేసినా సరే ప్రభుత్వం తీరు, పోలీసుల తీరు మారడంలేదని చెప్పారు. కూటమి ప్రభుత్వం దుర్మార్గలను చేసుకుంటుపోతుందని, ప్రభుత్వానికి కోర్టులన్నా, న్యాయవ్యవస్థలన్న లెక్కలేదని నియంతపాలన సాగిస్తున్నారని చెప్పారు. చంద్రబాబు నాయుడు చెప్పిన సూపర్‌సిక్స్ పథకాలు అమలు కాకపోవడంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఎక్కడ నిరసన సభ తగులుతుందోనని వైసీపీ నాయకుల మీద, కార్యకర్తల మీద అక్రమ కేసులు బనాయించడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నా కూడా వైసీపీకి ప్రజల్లో గణనీయమైన మద్దతు పెరుగుతుందని తెలిపారు. రోజు రోజుకు వైసీపీకి మద్దతు పెరుగుతుండడంతో మళ్లీ కక్షసాధింపు చర్యలకు చంద్రబాబు నాయుడు, లోకేశ్‌లు తెరలేపుతున్నారని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత బీఎన్‌ఎస్‌ఎస్ 111 సెక్షన్ అమలులోకి వచ్చిందని అయితే వీటిని అడ్డంపెట్టుకుని వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులు, మాజీ ఎంపిలు, వైసీపీ శ్రేణుల పై అక్రమ కేసులు బనాయించి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. పోలీసులు అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలకకుండా చట్టప్రకారం నడుచుకోవాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. తన పార్టీ అధికారంలోకి వస్తే అవినీతి, అక్రమాలకు పాల్పడిన, వత్తాసు పలికిన అధికారులకు విడిచిపెట్టే ప్రసక్తి ఉండదని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వానికి వత్తాసు పలికి అక్రమ కేసులు బనాయించే వారిని కోర్టుల దృష్టికి తీసుకువెళతామని ఆయన హెచ్చరించారు.

# నిధులకు కృషి చేస్తా ..

: మంత్రి ఎన్ ఎం డి ఫరూక్.



**పాణ్యం ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** ఎన్టీఆర్ షాదిఖాన మరమ్మతలకు నిధులు మంజూరు చేస్తామని రాష్ట్ర న్యాయశాఖ, మైనార్టీ శాఖ మంత్రి ఫరూక్ హామీ ఇచ్చారని జిల్లా టిడిపి ముస్లిం మైనారిటీ కార్యదర్శి ఖాదర్ భాషా పేర్కొన్నారు. గురువారం నంద్యాలలోని మంత్రి కార్యాలయంలో మంత్రితోపాటు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ను కలిసి షాదిఖానా మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరామన్నారు. టిడిపి హయాంలో నిర్మించిన షాదిఖానాలో పెళ్లిళ్ల చేసుకోవడానికి అవసరమైన సౌకర్యాలు లేకపోవడంతో మరమ్మత్తులు చేపట్టాలని ఎమ్మెల్యే గౌరు చరితను కోరడంతో రూ. 16 లక్షలతో ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా మంత్రిని కోరినట్టు తెలిపారు. అలాగే కబరిస్తాన్ మరమ్మత్తులు మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర టిడిపి ముస్లిం మైనారిటీ కార్యదర్శి అబ్దుల్ ఫారూఖ్, మహబూబ్ బాషా,షాకీర్ పాల్గొన్నారు.

# మైనార్టీలకు ప్రభుత్వ సంక్షేమపథకాలు అందించేందుకు కృషి

– రాష్ట్ర మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్

**నంద్యాల, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త ప్రతినిధి**



ప్రభుత్వం మైనార్టీలకు అందిస్తున్న సంక్షేమపథకాల సమర్థవంతంగా అందించేందుకు కృషిచేస్తానని రాష్ట్రమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్ భరోసా ఇచ్చారు. ఎపి వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్‌అబ్దుల్‌అజీజ్ తన పర్యటనలో భాగంగా గురువారం నంద్యాల తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ కార్యాలయంలో రాష్ట్రన్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎండి.ఫరూక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఫరూక్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్‌భూముల రక్షణకు ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారు. అలాగే ఇమాముల సంఘం నాయకులు ముస్లిం మైనార్టీల సమస్యలను మంత్రి ఎన్‌ఎండి. ఫరూక్, షేక్ అబ్దుల్ అజీజ్‌ల దృష్టికి తీసుకువెళ్లారు. మజీద్ నందు విధులు నిర్వహిస్తున్న ఇమాములు, మౌజన్ల గౌరవవేతనం, ముస్లింమైనార్టీల విద్య , ఉపాధి అవకాశాలు, వక్ఫ్‌భూముల పరిరక్షణ,మసీదుల అభివృద్ధి, తదితర కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు, ఇమామ్‌లు, టిడిపి కౌన్సిలర్లు, టిడిపి నాయకులు, వివిధ ముస్లిం సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మల్లికార్జున స్వామి రథోత్సవం

**పెద్దకడుబూరు,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త**



మండల కేంద్రమైన పెద్దకడుబూరులో వెలసిన మల్లికార్జున స్వామి రథోత్సవ వేడుకలు గురువారం సాయంత్రం వైభవంగా జరిగాయి. మహా శివరాత్రి పురస్కరించుకుని గ్రామంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఉదయం నుండే స్వామి వారికి వివిధరకాల పూజలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి రథోత్సవంపై కూర్చోబెట్టి గ్రామ చావడి నుండి రామాలయం వరకు రథోత్సవాన్ని లాగారు. ఆలయ ధర్మకర్త నరవ రమాకాంత్‌రెడ్డి, విరుపాక్షిరెడ్డి, రంగారెడ్డి,మురళీరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, పూజారులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# నీటితొట్టిలో పడి చిన్నారి మృతి

**రుద్రవరం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త**



మండలకేంద్రమైన రుద్రవరానికి సమీపంలోని రెడ్డిపల్లె గ్రామంలో నీటితొట్టిలో పడి ఏడాది చిన్నారి మృతి చెందిన ఘటన గురువారం పలువురిని కంట తడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే. . .గ్రామానికి చెందిన చిన్నరాయుడు, నీరజ దంపతులకు ఇద్దరు కుమారులు. వీరిలో చిన్న కుమారుడు సూర్యకు ఏడాది వయసు. తల్లిదండ్రులు ఇంటిదగ్గర పనులు చేసుకుంటుండగా చిన్నారి ఆడుకుంటూ నీటితొట్టిలో పడి ఊపిరాడక మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు.చిన్నారి మృతితో తల్లిదండ్రులు దుఃఖంతో విలపించారు. చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ఘోర రోడ్డు ప్రమాదం..!

: ప్రమాద సంఘటన చూసి బోర్న వినిపించిన కుటుంబ సభ్యులు
: సంఘటన స్థలానికి చేరుకున్న ఆత్మకూరు ఎస్సై వెంకట నారాయణ రెడ్డి

**ఆత్మకూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**



పట్టణ శివారు లోని కర్నూలు గుంటూరు జాతీయ రహదారిపై గురువారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలయ్యాడు వివరాల్లోకి వెళితే ఆత్మకూరు మండల పరిధిలోని శ్రీపతిరావు పేట గ్రామానికి చెందిన వేల్పుల సుమిత్ర వయస్సు 26 అనే యువకుడు మధ్యాహ్నం సమయంలో పని ఉందని ఆత్మకూరు పట్టణానికి రావడం జరిగింది పని ముగించుకొని తన స్వగ్రామానికి వెళ్తుండగా పట్టు పరిశ్రమ ఉత్పత్తి కేంద్రం ఎదురుగా శ్రీశైలం నుండి ఆత్మకూరు వైపు గా వస్తున్న బొలెరో వాహనం ఢీకొనడంతో ఆ యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు ప్రమాద సంఘటనలో యువకుడి తలభాగం చంద్రబంద్రమైంది విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని కన్నీరు మున్నేరుగా విలపించారు విషయం తెలుసుకున్న గ్రామస్తులు స్నేహితులు బాధ వ్యక్తపరిచారు సంఘటన స్థలానికి చేరుకున్న ఆత్మకూరు ఎస్సై వెంకట నారాయణ రెడ్డి కుటుంబ సభ్యులుఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు

# కొత్తూరులో నాగలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం..



**పాణ్యం ఫిబ్రవరి27, ప్రభాతవార్త:** మండలంలోని కొత్తూరు సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వెలిసిన నాగలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం గురువారం తెల్లవారు జామున కళ్యాణ మహోత్సవం వైభవం నిర్వహించినట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రామకృష్ణ తెలిపారు ఈ సందర్భంగా కార్యనిర్వణ అధికారి మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకొని స్వామివారికి అభిషేకాలు అర్చనలు విశేష పూజలు చేసి కళ్యాణ మహోత్సవం కనుల పండగ గా నిర్వహించడం జరిగిందన్నారు అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఇచ్చారు పూజారులు రవి స్వామి నాగేశ్వరయ్య ఆలయ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది అన్నారు

# ఉద్యోగులకు అండగా ఉంటాం

: మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు అరుణ

**నందికొట్కూరుటౌన్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :**



ప్రభుత్వ రంగాల్లో వివిధ శాఖల్లో పనిచేసే మహిళా ఉద్యోగులకు తాము అండగా ఉంటామని అత్మకూరు డివిజన్ మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు కె.అరుణ అన్నారు. గురువారం నందికొట్కూరు మండలాభివృద్ధి కార్యాలయంలో డివిజన్ జెఏసి అమరావతి మహిళా ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు అరుణ మాట్లాడుతూ మహిళల భద్రత ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అన్నారు. ఇప్పటికీ సమాజంలో మహిళలు చాలా సందర్భాల్లో తమ భద్రత గురించి ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేసే మహిళలు తమకు ఎదురయ్యే సమస్యలను తమ దృష్టికి తెస్తే వారికి అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవం విజయవంతం చేసేందుకు ఈ సమావేశంలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. అదేవిధంగా నందికొట్కూరు, అత్మకూరు నియోజకవర్గాల్లో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని ఈ సమావేశంలో తీర్మానించారు. జనరల్ సెక్రటరీ అలివేలమ్మ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు ఎవరికీ భయపడకుండా తమ సమస్యలను మహిళా సంఘం ముందు ఉంచాలని సూచించారు.మార్చి 8వతేదీన నంద్యాలలో జరిగే మహిళా దినోత్సవానికి ప్రతి మహిళా ఉద్యోగురాలు తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో మహిళా ఉద్యోగులు ఎన్‌ఆర్‌జిఎస్ కవిత, విజయలక్ష్మి, టీచర్ రమాదేవి, సీనియర్ అసిస్టెంట్ శశికళ, జూనియర్ అసిస్టెంట్ హర్షిని, ట్రెజరర్ అనూష, తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం శ్రీ కాశీవిశ్వనాథుని రథోత్సవం

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 27 , ప్రభాతవార్త**



జూపాడుబంగ్లా మండలం తంగెడంచ గ్రామంలో వెలసిన శ్రీ కాశీవిశ్వనాద స్వామి రథోత్సవం గురువారం సాయంత్రం కమనీయంగా సాగింది. బుధవారం అర్ధరాత్రి లింగోద్భావం అనంతరం స్వామివారి కళ్యాణమహోత్సవం జరిగింది. అనంతరం స్వామివారిని పల్లకిలో కూర్చోబెట్టి ఊరేగింపు నిర్వహించారు. ఉదయం రథం వద్ద నిత్యహోమం, బలిహారణం, మధ్యాహ్నం మహానివేదన, సాయంత్రం 5.40 గంటలకు అలంకరించిన రదంపై కాశీవిశాలాక్షమ్మ విగ్రహాలను కూర్చుండబెట్టి ఆలయ ధర్మకర్త కుటీంబీకులు ,గ్రామ నాయకులు, ప్రజలు రదాన్ని ప్రారంభించారు.రథశాల నుంచి ప్రారంభమై సుంకులమ్మ గుడి, కెజిరోడ్డు మీదుగా రామాలయం వరకు భక్తజన సందోహం మధ్య రథయాత్ర సాగింది. రథోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ లక్ష్మినారాయణ ఆదేశాల మేరకు పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈదుల ఈశ్వరరెడ్డి, చెన్న కేశవగౌడ్, శివకుమార్ గౌడ్, గ్రామ నాయకులు పిక్కిలి శ్రీనివాసులు, శ్రీనివాసరెడ్డి, కృష్ణ యాదవ్, తిరుమలరావు ,ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా తిమ్మప్ప అవధూత రథోత్సవం

**మంత్రాలయం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో వెలసిన శ్రీ తిమ్మప్ప అవధూత రథోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఆలయ పూజారులు,అర్చకుల ఆధ్వర్యంలో తిమ్మప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ గ్రామంలో రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.తిమ్మప్ప ధూతను పల్లకీలో అశేష భక్తులమధ్య ఊరేగించారు.ఈశ్వరుని చిత్రపటాన్ని రథంపై ఊరేగించారు. గ్రామప్రజలు,భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. సిఐ రామాంజులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి గోవిందమ్మ,సర్పంచ్ మేకల సుజాత, ఎంపిటిసిలు నరసమ్మ,జయలక్ష్మి నాయకులు రోగప్ప,లక్ష్మయ్య, మేకల నారాయణ,పోలివీరేష్, శివ,తిమ్మప్ప,డీలర్ హనుమంతు, యాగంటి ఈరన్న,హుసేని తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సంగమేశ్వరుని కళ్యాణ మహోత్సవం



**కొత్తపల్లె, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంలో వెలసిన సప్తనదుల సంగమేశ్వరంలో గురువారం లలీత సంగమేశ్వరస్వామి, అమ్మవార్ల కళ్యాణమహోత్సవం అశేషభక్తజనం మధ్య కన్నులపండుగగా జరిగింది. అత్యంతవైభవంగా అలంకరించిన కళ్యాణవేదికపై స్వామి, స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులు ఆశీనులు కాగ సాంప్రదాయబద్ధంగా భాజ భజంత్రిలు మోగుతుండగా ఆలయ అర్చకులు తెలకపల్లి రఘురామశర్మ కళ్యాణం నిర్వహించారు. అంతకుముందు స్వామి అమ్మవార్లకు అభిషేకం కుంకుమార్చన, పుష్పార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కన్నుల పండువగా దుర్గా భోగేశ్వరుడి కళ్యాణ మహోత్సవం

- భక్తులతో కిటకిటలాడిన ఆలయం
- స్వామివారిని దర్శించుకున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**గడివేముల, ఫిబ్రవరి27, ప్రభాతవార్త;** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గడివేముల మండలంలో వెలసిన దక్షిణకాశీగా పేరొందిన శ్రీ దుర్గా భోగేశ్వరస్వామి దేవస్థానం గురువారం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచి భక్తులు పంచమ కోనేరులలో పుణ్య స్నానాలు ఆచరించి స్వామివారికి పూజలు నిర్వహించారు. వేకువజామున మూడున్నర నుంచి 5;30 గంటల



వరకు స్వామివారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా బుష్యశృంగమహర్షిని కళ్యాణ పెద్దగా ఆహ్వానించి ఆయన పర్యవేక్షణలో దుర్గా భోగేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. సురా వెంకటరమణారెడ్డి దంపతులు స్వామివారి తరపున కంది శ్రీనివాసులు దంపతులు, రొద్ద నాగేష్ దంపతులు అమ్మవారి తరపున కళ్యాణంలో పాల్గొన్నారు. ఈ కళ్యాణ మహోత్సవం తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు శ్యాంసుందర్‌శర్మ, గడివేముల ప్రధాన అర్చకులు కొండూరి ఆదినారాయణశర్మ ఆధ్వర్యంలో స్వామివార్లకు మహన్యాస పూర్వ రుద్రాభిషేకం, ధూప దీప నైవేద్యం నిర్వహించారు. సాయంత్రం నందికోల సేవతో కళ్యాణ వరులకు నంది వాహనోత్సవం నిర్వహించారు. ఆలయానికి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, ఎమ్మెల్యే తనయుడు, యువ నాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డి విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారి ఎల్.రామానుజన్, ఆలయ ఫెస్టివల్ చైర్మన్ కంది శ్రీనివాసులు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డికి పూర్ణకుంభంతో ఘన స్వాగం పలికి ఆలయ అతిథి మర్యాదలతో, పూలమాలలతో శాలువాలతో సత్కరించి ఆలయ జ్ఞాపికను అందజేశారు. శ్రీ దుర్గా భోగేశ్వర దర్శనార్థం వచ్చిన భక్తాదులకు అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన సౌకర్యాలు కల్పించారు. పాణ్యం సీఐ కిరణ్‌కుమార్‌రెడ్డి, గడివేముల ఎస్ఐ సి.సి.నాగార్జునరెడ్డి పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



# కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్న పోలీసులు

- రూ.2.5 లక్షల మద్యం పట్టివేత
- ఇద్దరిపై కేసు నమోదు



**మంత్రాలయం,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం వద్ద పెద్దమొత్తంలో కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ రామాంజులు గురువారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు కోడుమూరు మండలం పాలకుర్తి గ్రామానికి చెందిన ఈడిగ విజయ్‌కుమార్‌గౌడ్,వెంకటగిరి గ్రామానికి చెందిన దూదేకుల శ్క్షావలి అనే ఇద్దరు వ్యక్తులు ఓ వాహనంలో కర్ణాటక మద్యం తరలిస్తున్నట్లు రాబడిన సమాచారం మేరకు తమ సిబ్బందితో కలిసి దాడిచేసి పట్టుకున్నామన్నారు. వీరివద్దనుండి సుమారు రూ.2.5 లక్షలు విలువచేసే 34 బాక్సుల మద్యాన్ని స్వాధీనం చేసుకునామ్నన్నారు.వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు.ఇందులో విజయ్‌కుమార్‌గౌడ్ పరారీలో ఉన్నాడన్నారు. ఇద్దరిపై కేసు నమోదుచేసి శ్క్షావలిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది సోము,రమణ, విజయ్‌కుమార్, జలీల్‌భాష తదితరులు పాల్గొన్నారు.